# టైమ్స్ ఆఫ్ వార్త


ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ శుక్రవారం, 22 - నవంబర్ - 2024 సంపుటి : 16 సంచిక : 107 పేజీలు 08 వెల : 6/-


# కాంగ్రెస్‌లో అసమ్మతి సెగలు?

- నాలుగు దశాబ్దాలుగా పార్టీని నమ్ముకున్న సీనియర్ల భవిష్యత్తు ప్రశ్నార్థకమేనా?
- ఆయా రాం.. గయా రామ్‌లకు కాంగ్రెస్‌లో పెరుగుతున్న ప్రాధాన్యత?
- నామినేట్ పదవుల పంపకాలలో పార్టీ మారిన వారికే అగ్రస్థానం
- కాంగ్రెస్‌ను సంస్థగతంగా బలోపేతం చేసిన సీనియర్లకు మొండి చెయ్యనా?
- కాంగ్రెస్ పార్టీకి సేవాదళ్ సైన్యం లాంటిది.. అయినా పార్టీలో వారికి ప్రాధాన్యత శూన్యం




టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి (ఖాజా భాయి)

తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీగత నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తూ, పార్టీ అధికారంలో వచ్చేందుకు సంస్థగతంగా భలో పేతం చేసిన పార్టీ సీనియర్ నేతలకు పదవుల పంపకాల దగ్గర మాత్రం అధికార కాంగ్రెస్ పార్టీలో ఇటీవల కాలంలో అధికార వాంఛతో పార్టీలో చేరిన ఆయారాం.. గయారాంలకు ప్రాధాన్యత పెరిగిపోయిందని, మంత్రులు, ఎమ్మెల్యే, ఎంపీల ఆశీస్సులు ఉన్న వారికే నామినేట్ పదవులు వరిస్తున్నాయని, కానీ పార్టీ అధికారంలో లేనప్పుడు ఎన్నో అవమానాలకు గురై, ఎన్నో కేసుల్లో ఇరుక్కొని, ఇటీవల జరిగిన పార్లమెంట్, అసెంబ్లీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ సూచించిన అభ్యర్థుల విజయాల కోసం అహర్నిశలు కృషి చేసిన సీనియర్ పార్టీ క్యాడర్ కు రాష్ట్రస్థాయి లీడర్ షిప్ పరిగణలోకి తీసుకోవడం లేదని గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి పార్టీ సీనియర్ క్యాడర్లో చాప కింద నీరులా అసమ్మతి రాగాలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా చారిత్రాత్మక తెలంగాణ రాష్ట్ర సాధనలో అప్పట్లో నిర్వహించబడ్డ అలై.. భలై కార్యక్రమాలు కీలక భూమిక పోషించాయని సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో విన్నవించిన విషయం తెలిసింది. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ దీప్ దాస్ మున్షి గతంలో తెలంగాణ రాష్ట్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని రోజుల్లో సంస్థగతంగా పార్టీని బలోపేతం చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులే నామినేట్ పదవులకు అర్హులని, ప్రభుత్వం కన్నా పార్టీయే ముఖ్యమని డిసిసి అధ్యక్షులతో గతంలో ఆమె తెలిపిన విషయం విధితమే. అంతేగాక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయమేనుక మెజార్టీ హరిజన గిరిజన వెనుకబడిన వర్గాల కృషితోనే మెజార్టీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకున్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. కాగా ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం నామినేటెడ్ పదవుల భర్తీకి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. అందులో 37 మంది అభ్యర్థులకు వివిధ నామినేట్ పదవులలో నియమిస్తూ ఉత్తరుడు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే వాటిలో కూడా పార్టీ మారిన వారే గాక అగ్రవర్ణాలకు చెందిన నాయకులకే ప్రాధాన్యత కలిగిన చైర్మన్ పదవులు దక్కాయని కాంగ్రెస్ నేతలు బహిరంగంగానే చర్చించుకున్న విషయం తెలిసిందే. ఇంకా రాష్ట్రంలో భర్తీ కావలసిన 57 నామినేటెడ్ పదవులను కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేయాల్సింది. ఈ క్రమంలో అత్యధిక మెజార్టీ కాంగ్రెస్ సీనియర్ నాయకత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులకు పార్టీ యాచకులుగా పరిగణిస్తుందటు బీసీ అగ్ర నేతలే బాహటంగా ప్రకటించడం పట్ల వివిధ రకాల వ్యాఖ్యానాలు వినిపించాయి. అంతేగాక కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు సైతం చాప కింద నీరు లాగా అంతర్లీనంగా అసమతి రాగాలు నెలకొని ఉన్నాయని అవి ఎప్పుడు బయటపడతాయో వేచి చూడాల్సిందేనని రాజకీయ పరిశీలకు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి సేవాదళ్ సైన్యం లాంటిదని అయినా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పదవుల పంపకాలలో ఎలాంటి ప్రాధాన్యత కల్పించడం లేదని వారు బాహటంగానే ఆరోపిస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం, టిపిసిసి నాయకత్వం రాష్ట్రంలో జరగబోవు మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ, గ్రామ సర్పంచులు, వార్డు మెంబర్లు, ఇతరేతర సంస్థలలో నామినేట్ చైర్మన్ పదవులను ఆశిస్తున్నవారు ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేల వెంట ఉంటున్నారే తప్ప పదవుల పందారంలో ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ప్రాధాన్యత కల్పిస్తే, సీనియర్లను కాదని జూనియర్ కేడర్ కు ప్రాధాన్యతఇస్తూ అడుగులు వేస్తే ఇంతకాలం కాంగ్రెస్ జెండా భుజాల మోసిన పార్టీ నాయకులు, కార్యకర్తలలో ఇప్పటికే నెలకొని ఉన్న అసమతి తారాస్థాయికి చేరుకునే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అంతేగాక పార్టీ ర్యాంపు దారుల కనుసన్నాలలో ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటే పార్టీకి నష్టం వాటిల్లే అవకాశం ఉందని సేఫలజిస్టులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో కాంగ్రెస్ పునరుజీవం కావాలంటే ప్రభుత్వం, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్, సమిష్టిగా ఇంకా ఖాళీగా ఉన్న 57 నామినేటెడ్ కార్పొరేషన్ చైర్మన్ పదవులను, మంత్రివర్గ విస్తరణను ఆచితూచి సమిష్టి నిర్ణయాలు తీసుకొని ప్రతిష్టమైన చర్యలు చేపట్టకపోతే భవిష్యత్తులో తెలంగాణ సాధన కోసం ఎన్నో నిర్బంధాలను, ఒడిదుడుకులను ఎదుర్కొని కాంగ్రెస్ జెండాను వదలకుండా పార్టీ విజయం కోసం కృషి చేసిన వారిని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత వీరిపై ఎంతైనా ఉంది. లేకపోతే కాంగ్రెస్ పార్టీ ఒంటెద్దు పోకడలతో యధా రాజా తథా ప్రజా అన్న చందాన నిర్ణయాలు తీసుకుంటే అసమతితో ఉన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ షిప్ నష్టపోయి ఆస్కారం ఎంతైనా ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అంతేగాక కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియమించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వారి సంవత్సరం కాలం అయిపోయినప్పటికీ ఇప్పటికీ జిల్లా కార్యవర్గాలతో పాటు మండల, గ్రామ, వార్డ్ కమిటీలను

మిగతా 7లో..

## నదులను కబళిస్తే.. మనుగడే ప్రశ్నార్థకం



### హైదరాబాద్‌కు మూసీ వరం కావాలి..శాపం కాదు

### ప్రక్షాళనకు అండగా నిలిచే వారందరికీ ధన్యవాదాలు : సీఎం రేవంత్ పోస్ట్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

నదులు కనుమరుగైతే మనిషి మనుగడే ప్రశ్నార్థకమవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల 'మూసీ పునరుజ్జీవం- ప్రక్షాళన' పేరుతో అక్రమ కట్టడాలను హైడ్రా కూల్చివేస్తోంది. ఈనేపథ్యంలో పలువురి నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి సోషల్‌మీడియాలో తనదైన శైలిలో స్పందించారు. ”నదుల వెంట నాగరికత వర్ధిల్లాలి. నదులను కబళిస్తే మనిషి మనుగడే ప్రశ్నార్థకమవుతుంది. ప్రజారోగ్యం, పటిష్ట ఆర్థికం, పర్యావరణ కోణాల్లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చెందాల్సిన హైదరాబాద్‌కు మూసీ ఒక వరం కావాలి. గానీ శాపంగా మిగిలిపోకూడదు. మూసీని ప్రక్షాళన చేయాలన్న ప్రజా ప్రభుత్వ సంకల్పం ఈ తరానికే కాదు తరతరాలకు మేలు చేసే నిర్ణయం. ఈ నిర్ణయానికి అండగా నిలిచే ప్రతి వ్యక్తికీ, ప్రతి వ్యవస్థకు ధన్యవాదాలు” అంటూ రేవంత్ భావోద్వేగంగా ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రితో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

- సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు సువర్ణాక్షరాలతో లిఖించదగిన ఘట్టం
- ప్రజా ఆరోగ్యం, ప్రమాణాలతో కూడిన విద్య ప్రభుత్వం బాధ్యత
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ
- రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాలు, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:

ఉత్తర తెలంగాణలోని మంచిర్యాల జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన ఘట్టమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తాలో 300 కోట్ల రూపాయల నిధులతో మంజూరైన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాలు, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టిజిఎంఎస్ఐడిసి ఎండి హేమంత్ బొర్కడే, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, తెలంగాణ కనీస వేతనాల వేజెస్ బోర్డ్ చైర్మన్ బి జనక్ ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా హరీష్ రాజ్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఎండి సులేమాన్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ, ఉత్తర తెలంగాణ ప్రాంతంలో మంచిర్యాల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రితో ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తామని, ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ ప్రాంతంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు మంచి ఆలోచన అని, పేద కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు, ప్రమాణాలతో కూడిన విద్య అందించడం ప్రభుత్వం బాధ్యతగా తీసుకుంటుందని తెలిపారు. వైద్య సేవల కోసం హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లకుండా, 90 శాతం వైద్యం ఇదే ప్రాంతంలో ఉచితంగా అందించి, ప్రజలలో ఆరోగ్యంపై భద్రత, నమ్మకం కలిగిస్తామన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 6 పడకలను 30 పడకలకు అప్ గ్రేడ్ చేయడంతో పాటు మరిన్ని ఉప కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో 7 వేలకు పైగా వైద్య సిబ్బందిని నియమించడం జరిగిందని, సుమారు 54 వేల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడం జరిగిందని తెలిపారు. అత్యవసర సేవల సమయంలో వేగవంతమైన వైద్యం అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా అంబులెన్స్ ల సంఖ్యను పెంచేందుకు చర్యలు తీసుకుంటామని, గిరిజన ప్రాంతాలలో 2, మండలానికి 1 చొప్పున అందించేందుకు కార్యచరణ రూపొందిస్తామని వివరించారు. ప్రతి 30, 35 కిలోమీటర్లకు ఒక ట్రామా కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, రాష్ట్ర వ్యాప్తంగా 74 ట్రామా కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించడం జరిగిందన్నారు. రోడ్డు ప్రమాదాల కారణంగా ప్రజలు ప్రాణాపాయానికి గురి కాకుండా బ్లాక్ స్పాట్ ప్రాంతాలలో అంబులెన్స్ లను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని కిడ్నీ డయాలసిస్ కేంద్రంలో 10 పడకలను 30 పడకలకు పెంచడంతో పాటు దయాబెటిక్ వ్యాధిగ్రస్తుల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మిగతా 7లో..

TIMES OF VARTHA (22-11-2024)MAA_times of varha main (13-2).qxd 11/22/2024 6:07 AM Page 2



## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదుకు మంచి ఆదరణ



- వర్ధన్నపేటలో సభ్యత్వ నమోదు
- వర్ధన్నపేట నియోజక వర్గ ఇంచార్జ్ చాడ మరియ(సురేఖ)

టైమ్స్ఆఫ్ వార్త – వర్ధన్నపేట:

తెలుగుదేశం పార్టీ చేపట్టిన సభ్యత్వ నమోదుకు వర్దన్నపేట నియోజకవర్గ పరిధిలో ప్రజల నుండి మంచి ఆదరణ లభిస్తుందని పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చాడ మరియ (సురేఖ) అన్నారు. గురువారం వర్దన్నపేట పట్టణంలో వర్దన్నపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చాడ మరియా సురేఖ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడానికి చాలామంది కార్యకర్తలు ముందుకు వస్తున్నారని పూర్వ కార్యకర్తలు నాయకులందరూ సభ్యత్వ నమోదు చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ అందరికీ స్వాగతం పలుకుందని కోరారు.


## తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలు



- ఘనంగా ప్రపంచ మత్యకారుల దినోత్సవం
- పల్లెపల్లెకు ముదిరాజ్ జెండా
- ముదిరాజ్ గుండెల్లో చైతన్య ఎజెండా

టైమ్స్ఆఫ్ వార్త–వర్దన్నపేట:

తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలు ఇల్లంద గ్రామ ముదిరాజులు ఘనంగా నిర్వహించారు. గురువారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో వర్దన్నపేట మండలంలోని ఇల్లంద గాంధీనగర్ లో ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిలి ముదిరాజ్, జిల్లా యువత అధ్యక్షులు పోలు అమర్ చంద్ ముదిరాజ్, వరంగల్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘ చీఫ్ ప్రమోటర్ చొప్పరి సోమయ్య ముదిరాజ్ లు హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ముదిరాజ్ ల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ముదిరాజులు సంఘటితంగా ఐక్యంగా ఉండి హక్కుల కోసం పోరాడాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ముదిరాజుల



ను బిసి డి నుండి బీసీ ఎ రిజర్వేషన్ లోకి మార్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి గోనెల అనురాధ ముదిరాజ్, ఇల్లంద ముదిరాజ్ కుల పెద్దలు సుంకరి సాంబయ్య, పిట్టల భాస్కర్, పిట్టల కుమారస్వామి, కొండ ఉప్పలయ్య, మత్స్యశాఖ అధ్యక్షులు సుంకరి స్వామి, ఉపాధ్యక్షులు మట్టేపెల్లి సుభాష్, కార్యదర్శి సంగినేని భీంరాజ్, డైరెక్టర్లు సుంకరి భిక్షపతి, భిక్షపతి, బొల్ల సదానందం, పిట్టల ప్రభాకర్, లెల్లెల రాజేందర్, పిట్టల రాజు, మాజీ అధ్యక్షులు సోడెం నాగయ్య, గుర్రపు ఉప్పలయ్య,కొండ కొమురయ్య, పరపతి సంఘం అధ్యక్షుడు పండుగ బాబు, కార్యదర్శి సాంబయ్య, బొమ్మెర



స్వామి,పైడి, అంబటి ఎల్లస్వామి, లక్ష్మీనారాయణ, రాజు, వీరాస్వామి, రాములు, శీను, నర్సయ్య, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## వైజ్ఞానిక ప్రదర్శన విజయవంతం పట్ల ఎమ్మెల్యేకు సత్కారం

### నియోజకవర్గ సేవాదళ్ ఆధ్వర్యంలో సత్కారం

టైమ్స్ ఆఫ్ వార్త – చంద్రుగొండ



అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో అన్నపురెడ్డిపల్లి మండలంలో నిర్వహించిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన విజయవంతం పట్ల ఎమ్మెల్యేకు చిరు సత్కారం లభించింది. గురువారం దమ్మపేట మండలంలోని ఎమ్మెల్యే నివాసంలో నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి చిరు సత్కారం చేశారు. ఈ సందర్భంగా సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి మాట్లాడుతూ.... జిల్లా స్థాయిలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ ( వైజ్ఞానిక ప్రదర్శన) లో జిల్లాలోని పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన సుమారు 2000 మంది విద్యార్థులు పాల్గొని తమ యొక్క ప్రతిభను ఈ ప్రదర్శనలో కనబరిచారన్నారు. మూడు రోజులు పాటు కార్యక్రమాన్ని దగ్గరుండి నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపించిన ఎమ్మెల్యే కు వారు ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రదర్శన ద్వారా విద్యార్థుల సైతం కొత్త అనుభవాలను తెలుసుకున్నారని. దీని ద్వారా వారు కూడా రాబోయే రోజుల్లో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదుగుతారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కేశబోయిన నరసింహారావు, జిల్లా దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్, సేవాదళ్ నాయకులు బుంగ శ్రీను, సిహెచ్ లక్ష్మణ్, మడకం రాజేష్, కారం సుదీర్, సాయిబాబా, నాగరాజు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

### బెల్ట్ షాపులను తక్షణమే తొలగించాలి

### కేజీ కేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో బెల్ట్ షాపులు పూర్తిగా తొలగిస్తామని ప్రకటించింది. మొన్న వరంగల్ లో జరిగిన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బెల్ట్ షాపులు లేకుండా చేస్తామన్నారు. కానీ రోజురోజుకు ఇవి విస్తరిస్తున్నాయి తప్ప తగ్గడం లేదు. ఇచ్చిన మాట ప్రకారం వెంటనే వీటిని తొలగించే కార్యచరణ చేపట్టాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ డిమాండ్ చేశారు. గురువారం జనగాం జిల్లా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బెల్ట్ షాపులు తొలగించాలని ఎక్సైజ్ కార్యాలయం ముందు జరిగిన ధర్నాలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. మద్యం వలన లక్షలాదిమంది ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని, ఆర్థికంగా కుంగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం కోసం కాకుండా ప్రజల ఆరోగ్యం గురించి శ్రద్ధ తీసుకోవాలన్నారు. మహిళలు ఆత్మస్థైర్యంతో బ్రతికేలా చూడాలన్నారు.లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుడతామన్నారు. ఈ ధర్నా లో సీపీఎం జిల్లా నాయకులతో పాటు కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిది గోపి



జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుర్ర ఉప్పలయ్య, బాల్నె వెంకట మల్లయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు చట్ల ప్రభాకర్, కనకటి రాజయ్య, కమిటీ సభ్యులు పరిధిల భాస్కర్ , జొన్న గొని శ్రీనివాస్ ,బసవగాని మహేందర్, బండ పల్లి శంకరయ్య మార్క ఉపేందర్, బైరగోని వెంకటయ్య, బుసిగంపల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని ధర్నా..




టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు సంవత్సర కాలం అయితున్నప్పటికీ ప్రభుత్వం అమలు చేయలేదని వాటిని వెంటనే అమలు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర సహాయ కార్యదర్శి యేశాల గంగాధర్ కోరారు. ఎడపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించి తహసీల్దార్ దన్వాల్ కు వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర సహాయ కార్యదర్శి యేశాల గంగాధర్ మాట్లాడుతూ...ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని, ప్రతీ వికలాంగులకు 6వేల పెన్షన్ ను ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఆంధ్రప్రదేశ్ లో వలే తెలంగాణాలో కూడా అవయవాలు లేని వికలాంగులకు 15వేల రూపాయలను ఇవ్వాలని అన్నారు.అలాగే వితంతువులకు 4వేల పెన్షను అందజేయాలనీ అన్నారు. ప్రతీ నెల 5వ తేదీలోపు వికలాంగులకు, వృద్దులకు, వితంతువులకు పెన్షన్లు అందజేయాలని కోరారు.వికలాంగుల పెన్షన్ కోసం నూతన దరఖాస్తు దారులకు వెంటనే పెన్షన్లు అమలు చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన పథకాలను మొట్ట మొదటగా వికలాంగులకు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో ఎడపల్లి మండల అధ్యక్షులు రాకేష్ వర్మ, మండల కార్యదర్శి గోవుర్ సాయిలు,మండల కోశాధికారి సాయమ్మ, మండల కమిటీ సభ్యులు లకం సింగ్, లలిత,సుజాత, లావణ్య, నరసాగౌడ్, శివ, సాయి, గంగాధర్, జావీద్, సవిత, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నగూడూర్‌లో ఘనంగా మత్స్య శాఖ దినోత్సవ వేడుకలు...

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



చిన్నగూడూరు మండల కేంద్రంలో మత్స్యశాఖ దినోత్సవం సందర్భంగా గ్రామ మత్స్య శాఖ అధ్యక్షులు కొల శ్రీనుముదిరాజ్ ఆధ్వర్యంలో గురువారం ముదిరాజ్ కాలనీ లో మత్స్యశాఖ జెండాను కోల శీను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్య శాఖ ద్వారా ముదిరాజులకు అందవలసిన ఫలాలు మరియు హక్కులను సభ్యత్వాలను సమన్వయం తో పాటు పడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ మండల అధ్యక్షులు గంగరబోయిన శ్రీను ముదిరాజ్, మత్స్య శాఖ సభ్యులు చాట్ల ముత్తయ్య, దుండి మల్లయ్య,బత్తెం వెంకన్న చాట్ల రామచంద్రు గంగరబోయిన యాదగిరి, దుండి ముత్తయ్య,బత్తెం రమేష్ ముదిరాజ్, కోలవీరయ్య, కొండ నవీన్, బీసు శీను తదితరులు ఉన్నారు.

## తెలంగాణ యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ




తెలంగాణ యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న సీట్లను స్పాట్ కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేయాలని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. యాదగిరి రావుకు తెలంగాణ యూనివర్సిటీ పి.డి.ఎస్.యూ ఆద్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వందల సంఖ్యలో తెలంగాణ యూనివర్సిటీలో సీట్లు ఖాళీగా మిగిలిపోతున్నాయని, పేద విద్యార్థులు యూనివర్సిటీ విద్యకు దూరమవుతున్నారని, బయట పీజీ కళాశాల లకు స్పాట్ కౌన్సిలింగ్ ద్వారా ఖాళీలను భర్తీ చేసుకోవడానికి అవకాశం ఇస్తున్నారని, కానీ యూనివర్సిటీలో గత కొన్ని సంవత్సరాలుగా ఖాళీ సీట్లను భర్తీ చేయడం లేదని అన్నారు. కావున ఈసారైనా ఖాళీగా ఉన్న ఇంటిగ్రేటెడ్ కోర్సులు, పీజీ, ఎల్ ఎల్ బి, బిఎడ్ సీట్లను స్పాట్ కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేసి గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ యూనివర్సిటీ నాయకులు ప్రిన్స్, రవీందర్, రాకేష్, బాలాజీ, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల కేంద్రంలో డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్ర రావు ఆదేశానుసారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్ల అద్వర్యంలో మండల కేంద్రానికి చెందిన మండల వినోద్ కుమార్ కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు కాగా గురువారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సూదగాని నగేష్ గౌడ్ చెక్కును మండల వినోద్ కుమార్ కి అందజేశారు. వారి వెంటపట్ల రవి, కిరణ్, వెంకటేష్, శ్రీనివాస్, రామకృష్ణ తదితరులున్నారు.



### రఘునాథపురం వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న

## దేవస్థానం ట్రస్ట్ సభ్యులు డాక్టర్ చింతకింది కృష్ణమూర్తి దంపతులు

టైమ్స్ ఆఫ్ వార్త – రాజాపేట (రిపోర్టర్ గజం శ్రవణ్ )



యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రఘునాథపురం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి పాదాల చెంత నుండి అతి చెరువులోనున్న కలియుగ ప్రత్యక్ష దైవం కోరిన కోరికలు తీర్చే అతి మహిమాన్వితమైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి వారిని గురువారం హైదరాబాద్ వాసులు దేవస్థానం ట్రస్ట్ సభ్యులు డాక్టర్ చింతకింది కృష్ణమూర్తి ధర్మపత్ని విజయలక్ష్మి దంపతులు సతీసమేతంగా కార్తీక మాసం గురువారం పర్వదినాన్ని పురస్కరిం చుకొని శ్రీ స్వామి వారిని అమ్మవార్లను దర్శించుకుని శ్రీ స్వామివారికి అమ్మవార్లకు సువర్ణ పుష్పార్చన అష్టోత్తర శతనామార్చనలు సహస్రనామార్చన ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ సౌమిత్రి రఘునాథ చార్యులు దేవస్థానం ట్రస్ట్ సభ్యులు డాక్టర్ కృష్ణమూర్తి విజయలక్ష్మి దంపతులను , శ్రీ స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి వేద ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు

## ఖబడ్దార్ జీవన్ రెడ్డి.. నీ పద్ధతి మార్చుకో

### తీవ్రంగా హెచ్చరించిన ఎస్కే బడే సాబ్

టైమ్స్ ఆఫ్ వార్త – మునుగోడు (రిపోర్టర్ గజం శ్రవణ్)



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో ఐఎన్టీయూసీ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు ఎస్కే బడేసాబ్ మాట్లాడుతూ కొన్ని రోజుల నుండి వివిధ పత్రికలలో నా మీద ఆరోపణలు చేస్తున్న ఐ ఎన్ టి యు సి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సుడిగు జీవన్ రెడ్డి మతి భ్రమించి మాట్లాడుతున్నారు అని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి ప్రజల్లో తీసుకుపోవాల్సింది మరిచి కార్మిక కర్షక సమస్యలు గాలిగి వదిలేసి అవగాహన లేకుండా మాట్లాడం తగదన్నారు. జీవన్ రెడ్డి మీకు జిల్లా పదవి ఎట్లా వచ్చిందో నాకు తెలుసు గతంలో ఐ ఎన్ టి సి జిల్లా సీనియర్ చాంద్ ఖాన్ మైనార్టీ నాయకులు జిల్లా అధ్యక్షులు ఐ ఎన్ టి సి పేరు ఉదయం ప్రకటిస్తే, సాయంత్రంలో గల మీ పేరు ఎలా వచ్చిందో నాకు తెలుసు .జిల్లా నాయకులు మండల అధ్యక్షులతో కలిసి అతి త్వరలో జాతీయ అధ్యక్షుడు జి.సంజీవరెడ్డి రాష్ట్ర నాయకులు ఎర్రగాని నాగన్న గౌడ్ మరియు ఆర్ డి చంద్రశేఖర్ ని కలిసి పిర్యాదు చేస్తాను అన్నారు. కబర్ధార్ జీవన్ రెడ్డి మైనారిటీ నాయకులను అనగతొక్కాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయి అని హెచ్చరించారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శుక్రవారం,
22-11-2024



# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి!

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్

తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కుటుంబ సమగ్ర సర్వే పలు గ్రామాల్లో దాదాపు పూర్తి కావచ్చింది కానీ కొన్ని గ్రామాల్ ఎన్యుమరేటర్ నిర్లక్ష్యంతో ఆలస్యంగా కావడంతో పాటు దీనిపై పూర్తి సమాచారం లేక కొంతమంది ఇబ్బందులు పడుతున్నారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని చిరునోముల గ్రామానికి చెందిన ఒక మహిళ జీవనోపాధి కోసం వేరే గ్రామంలో ఉంటూ కుటుంబ



సర్వే కోసం గురువారం గ్రామానికి వచ్చి సర్వే సమాచారం కోసం గ్రామ కార్యదర్శి కలవడానికి ప్రయత్నించగా కార్యదర్శి గ్రామంలో అందుబాటులో లేరు. గ్రామ కార్యదర్శి అందు బాటులో లేకపోవటంతో అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి మీడియా దృష్టికి తీసుకురావడం జరిగింది. చిరునోముల గ్రామ కార్యదర్శిని పత్రిక మిత్రులు ఫోన్లో సంప్రదించగా నాకు ఖమ్మంలో ఆడిట్ నడుస్తుంది కావున అందుబాటులో లేనని సమాధానం చెప్పడం జరిగినది.

### మండల పంచాయతీ అధికారి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి వివరణ:

గురువారం ఎటువంటి ఆడిట్ లేదని తెలియజేయడం జరిగినది. ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా విధులు నిర్వహించే సమయంలో ఖమ్మం వెళ్ళిన కార్యదర్శి పై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## క్షయ( టీబి ) వ్యాధి తరిమికొడదాం



### వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవికుమార్‌లి

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మరిపెడ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరిపెడ లో క్షయ (టీబి )వ్యాధి నిర్ధారణ కొరకు 2 వారాలు నుండి తగ్గని దగ్గు, జ్వరం ఉన్న వారి నుండి మండలం లో ఉన్న గ్రామాల నుండి తేమడా (కళ్ళే )45 శాంపిల్స్ తీసుకొని రావడం జరిగిందని వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి తెలిపారు. ఈ శాంపిల్స్ జిల్లా కేంద్రానికి పంపి టీబి నిర్ధారణ అయితే 6 నెలలు ఉచిత చికిత్స మరియు రూపాయలు 500 పరితోశకం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరిపెడ పరిధిలో 60 మందికి ప్రతి నెల టీబి మందులు ఇవ్వడం జరుగుతుందని, అదేవిధంగామండలం లో టీబి ని అంతం చేయడం కొరకు వయోజన బీసీజీ వాక్సిన్ కోసం ఇప్పటికే సర్వే చేయడం జరిగిందని త్వరలో వారందరికీ బీసీజీ వాక్సిన్ ఇవ్వడం జరుగుతుందని డాక్టర్ రవి తెలిపారు. ఈ కార్యక్రమం లో సూపెర్వైసోర్ సుదర్శన్, ఆచార్యలు, ల్యాబ్ టెక్నీషియన్ అనిత, రవికుమార్, హెల్త్ అసిస్టెంట్ నర్సయ్య, ఆశ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ మహాధర్నాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

మహబూబాబాద్‌లో బిఆర్ఎస్ పార్టీ చేపట్టనున్న గిరిజన రైతు మహా ధర్నాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గిరి జన రైతు ధర్నాకు అనుమతించింది. ఇందుకు సంబంధించి హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యా హ్నం 1 గంట వరకు ధర్నా చేపట్టేందుకు హైకోర్టు అనుమతి ఇచ్చింది. వెయ్యి మందితో ధర్నా చేపట్టొచ్చని న్యాయస్థానం స్పష్టం చేసింది. అయితే బిఆర్ఎస్ మాత్రం 50 వేల మందితో మహా ధర్నా చేపడతామని మొదట ప్రకటించింది. ఇప్పుడు హైకోర్టు తీర్పుతో తక్కువ మందితోనే ధర్నా కార్యక్రమం నిర్వహించే అవకాశం ఉంది. మహబూబాబాద్‌లో గిరిజన రైతుల మహాధర్నాకు అనుమతి కోరుతూ బిఆర్ఎస్ పార్టీ పోలీసుల అనుమతి కోరింది. కానీ, పోలీసులు ఈ ధర్నాకు అనుమతి నిరాకరించారు. తొలుత పోలీసులు ఎలాంటి నిర్ణయం ప్రకటించకపోవడంతో బిఆర్ఎస్ ముఖ్య నేతలంతా జిల్లా ఎస్పి కార్యాలయం ముందు బైఠాయించి ధర్నా చేపట్టారు. మహా ధర్నాకు అనుమతి ఇచ్చే వరకు కదిలేది లేదని ప్రకటించారు. చివరకు ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో హైకోర్టును బిఆర్ఎస్ నేతలు ఆశ్రయించారు.

## ప్రతి గ్రామంలో విద్యుత్ సమస్య లేకుండా చేయడమే రాజగోపాల్ రెడ్డి లక్ష్యం

టైమ్స్ ఆఫ్ వార్త – మునుగోడు (రిపోర్టర్ గజం శ్రవణ్ )




నల్గొండ జిల్లా గట్టుప్పల మండల కేంద్రంలో మునుగోడు శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు 57 కోట్ల ప్రత్యేక నిధులు కేటాయించారు. మునుగోడు నియోజకవర్గ గత చరిత్రలో ఇప్పటివరకు ఏ ఎమ్మెల్యే కూడా విద్యుత్ పరిష్కారం చూపలేదు అలాగే తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం కాలంలోనే ఏ ఎమ్మెల్యే కూడా 57 కోట్ల నిధులు తీసుకొచ్చిన దాఖలాలు లేవు. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో విద్యుత్ సమస్యలు లేకుండా చేయడమే రాజగోపాల్ రెడ్డి ఆకాంక్షం. గట్టుపల్ మండల కేంద్రంలో పనులు ప్రారంభం చేశారు. అలాగే మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా గత దశాబ్ద కాలం నుంచి ఉన్న సమస్యలు పరిష్కరించడానికి 57 కోట్లు ప్రత్యేక నిధులు కేటాయించారు. ఈ కార్యక్రమంలో గట్టుప్పల్ మండల అధ్యక్షుడు నామని జగన్నాథం. గట్టుపల్ గ్రామ అధ్యక్షుడు సామల యాదయ్య. కంచుకట్ల సంపత్ కుమార్. నామని బుచ్చయ్య. మోదుగు నాగిరెడ్డి. పగిళ్ల శంకరయ్య. మాదగాని ఆంజనేయులు. చెరుపెల్లి ఆంజనేయులు. మహమ్మద్ అబ్బాస్. మొహమ్మద్ నయీమ్. పెదగాని రాఘవేంద్ర. సత్తిరెడ్డి. రాములు. గోపాల్. తదితరులు పాల్గొన్నారు.

## పాలకూర్ల వారి వివాహ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

### ఉప్పల లింగస్వామి, నారాయణపురం మాజీ జెడ్పిటిసి వీరమల్ల భానుమతి -వెంకటేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త – మునుగోడు (రిపోర్టర్ గజం శ్రవణ్ )



యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం గ్రామానికి చెందిన పాలకుర్ల జంగయ్య గౌడ్ జంగమ్మ కుమార్తె వివాహం నారాయణపురం లో ని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో హాజరై నూతన దంపతులు పల్లవి అనిల్ గౌడ్ లను ఆశ్వినించారు ఈ యొక్క కార్యక్రమంలో నారాయణపురం మాజీ సర్పంచ్ కొన్ రెడ్డి నరసింహ, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏపూరి సతీష్, బద్దుల యాదగిరి యాదవ్, మారగొని శంకర్ గౌడ్,ఉప్పల నాగరాజు,కొండా నవీన్ గౌడ్,పానుగోతు గోపీ నాయక్ బంధుమిత్రులు చిలువేరు సైదులు, రాజు గౌడ్ , రమేష్ గౌడ్, రఘు నాయక్ తదితరులు పాల్గొన్నారు

## నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి

టైమ్స్ ఆఫ్ వార్త – మునుగోడు (రిపోర్టర్ గజం శ్రవణ్)

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని వెంకంభాయ్ తండా గ్రామానికి చెందిన కరెంటోత్ శుక్రు నాయక్– బుజ్జి, కరంటోత్ రమేష్– సుశీల నూతన గృహప్రవేశ కార్యక్రమం చౌటుప్పల్ లోని హనుమాన్ నగర్ లో హాజరయ్యారు ఈ యొక్క కార్యక్రమంలో నారాయణపురం మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ,యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏపూరి సతీష్,పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ, పానుగోతు బాలునాయక్,ఈనాడు విలేఖరి కొండ శ్రీను గౌడ్,మందుగుల దానయ్య,గునిగంటి రాజు, ఉప్పల నాగరాజు,కొండ నవీన్ గౌడ్, పానుగోతు గోపీనాయక్ బంధుమిత్రులు బొమ్మగోని వెంకటేష్ కరెంటో తు రాజు,కిషన్,పానుగోతు రాజు తదితరులు పాల్గొన్నారు.



# చట్టసభల్లో ముదిరాజులకు ప్రాధాన్యత ఇవ్వాలి

- బీసీ గణన వివరాలు బయటపెట్టాలి
- ముదిరాజ్ లను బీసీ డి నుంచి ఏలోకి మార్చాలి
- ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో పదేళ్లలో విశేష అభ్యున్నతి
- తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు బయ్య ఉపేందర్

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



తెలంగాణ రాష్ట్రంలోని బీసీ జనాభాలో ముదిరాజులు అత్యధికంగా 13శాతం ఉన్నారని, అటువంటి ముదిరాజులకు చట్టసభల్లో ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు బయ్య ఉపేందర్ డిమాండ్ చేశారు. గురువారం ప్రపంచ మత్స్యకార దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని మరిపెడ మత్స్యపారిశ్రామిక సహకార సంఘం సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానకి ఆయన హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన పదేళ్లలో శాసనమండలి చైర్మెన్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాశ్ ఆధ్వర్యంలో ప్రభుత్వాల నుంచి మత్స్యకార్మికులకు సుమారు 1000కోట్ల వరకు లబ్ధి చేకూరిందని, గ్రామాల్లోని సొసైటీల్లో సభ్యులకు మోపెడ్ లు, ట్రాలీలు, ఉచిత చేప పిల్లలు అందేలా ముదిరాజ్ మహాసభ కృషి చేసిందన్నారు. అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ మత్స్యకారులకు చెరువుల్లో ఉచిత చేప పిల్లల పంపిణీ కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీ గణన అనంతరం ముదిరాజులకు ప్రాధాన్యత కల్పించాలని, బీసీ గణన వివరాలు బయటపెట్టాలన్నారు. అదే విధంగా ఎన్నో ఏళ్లుగా ఆర్థికంగా వెనుకబడి ఉన్న ముదిరాజులకు బీసీ డీ నుంచి బీసీ ఏలోకి మార్చాలని డిమాండ్ చేశారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హాయాంలో జీవో ఇచ్చినా, మిగత కారణాలతో అది నిలిచిపోందన్నారు. తిరిగి ఇప్పుడు చేస్తున్న కులగణన అనంతరం బీసీ కమిషన్ ద్వారా సమాచారాన్ని సేకరించి, ముదిరాజుల స్థితి గతులను పరిశీలించి బీసీ ఏలోకి మార్చాలని కోరారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ముదిరాజులు అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మరిపెడ 12వార్డు కౌన్సిలర్ బయ్య బిక్షం, సొసైటీ డైరెక్టర్లు సూరబోయిన మల్లయ్య, కొండ ఉప్పలయ్య, చిదుముల వెంకన్న, కర్నె ఉప్పలయ్య, కొండ చిన్న ఉప్పలయ్య, సుంకరి రవి, సుంకరి శ్రీను, తమ్మనబోయిన లక్ష్మయ్య, సొసైటీ సభ్యులు బయ్య పెద్ద బిక్షం, సుంకరి ఉప్పలయ్య, బొజ్జ నర్సింహా, వెంకన్న, రమేష్, సుంకరి అశోక్, యాకుబ్, కర్ణాకర్, నక్కా మల్లేష్, బిక్షం, మహేష్, లింగయ్య, శ్రీను, మల్లయ్య, యల్లయ్య, సుంకరి కార్తిక్, వెంకటేష్, మత్స్యకార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం





టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:

తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం 21వ ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా నలుమూలలా, ప్రతి గ్రామంలో పండుగగా ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో ముదిరాజ్ లు ముదిరాజ్ జెండాను ఆవిష్కరించి, మిఠాయిలు పంచిపెట్టి, వేడుకలు నిర్వహించారు. జిల్లాలోని దండేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన వేడుకలకు తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు గరిగంటి కొమురయ్య ముదిరాజ్, జిల్లా యువజన అధ్యక్షుడు గరిగే సుమన్ ముదిరాజ్ లు ముఖ్య అతిథులుగా హాజరై, ముదిరాజ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ముందుగా ముదిరాజ్ కుల బంధువులందరికీ అంతర్జాతీయ మత్స్య కారుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన ముదిరాజ్ లను బిసి–డి నుండి బిసి–ఏ లోకి మారుస్తామని హామీ ఇచ్చి, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకోవాలని కోరారు. ముదిరాజ్ లు ఆత్మాభిమానంతో బతకాలి తప్ప, బానిసలుగా బతకరాదని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజ్యాంగబద్ధంగా ముదిరాజ్ లు పదవులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర బీసీ జనాభాలో ముదిరాజ్ లు అత్యధికంగా 13 శాతం ఉన్నారని, అటువంటి ముదిరాజ్ లకు చట్టసభల్లో సరైన ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గడచిన పదేళ్లలో ప్రస్తుత శాసనమండలి చైర్మన్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండి ప్రకాష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రభుత్వాల నుంచి మత్స్యకారులకు సుమారు 1000 కోట్ల వరకు లబ్ధి చేకూరిందని, గ్రామంలోని సొసైటీలోని సభ్యులకు మోపైడ్ లు, ట్రాలీలు, ఉచిత చేప పిల్లల అందేలా ముదిరాజ్ మహాసభ కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మహాసభ రాష్ట్ర కార్యదర్శి తండబోయిన శ్రీకాంత్, నాయకుడు కంకణాల సతీష్, జిల్లా ఉపాధ్యక్షుడు మేకల తిరుపతి, ముదిరాజ్ కుల బాంధవులు పాల్గొన్నారు.

# పార్లమెంట్‌లో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలి

### బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

పార్లమెంట్ సమావేశాలు నవంబర్ 25 నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం పార్లమెంట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి, చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ జాతీయ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం సంఘం ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీకి బహిరంగ లేఖను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ జనాభాలో 60 శాతం బీసీ జనాభా ఉన్నప్పటికీ చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు లేకపోవడం బాధాకరమని తెలిపారు. దేశవ్యాప్తంగా గత 40 సంవత్సరాలుగా బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలని ఉద్యమాలు నడుస్తున్నప్పటికీ, బీసీల న్యాయమైన డిమాండ్ పరిష్కరించడంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని ఆరోపించారు. పార్లమెంట్ లో ప్రాతినిధ్యం వహిస్తున్న 36 పార్టీల నుండి 32 పార్టీలు బీసీ రిజర్వేషన్ బిల్లుకు అనుకూలంగా లేఖలు ఇచ్చాయని గుర్తు చేశారు. తొమ్మిది రాష్ట్ర ప్రభుత్వాలు సైతం అసెంబ్లీ తీర్మానం చేసి పంపినప్పటికీ బీసీ రిజర్వేషన్ బిల్లు పెట్టకపోవడం అంటే బీసీలను రాజకీయ వివక్ష గురి చేయడమే అవుతుందని తెలిపారు. బీసీలకు రావాల్సిన ప్రజాస్వామ్య వాటా ఇవ్వకుండా, పాలకులు ఎన్నేళ్లు దాటవేస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా బీసీల ఆకాంక్షను గుర్తించి, చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో



ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు కర్రే లచ్చన్న, రాష్ట్ర కార్యదర్శి అక్కల రమేష్, సీనియర్ నాయకులు శాఖపూరి భీమ్సేన్, అక్కం సతీష్, ఆరెందుల రాజేశం లు పాల్గొన్నారు.




జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శుక్రవారం,
22-11-2024




# జాతీయ స్థాయిలో తెలంగాణ పోలీస్‌కు మంచి గుర్తింపు..

## ఎస్పీఎఫ్ డిజి డా.అనీల్ కుమార్..

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత పోలీసింగ్ వ్యవస్థలో చాలా మార్పులు వచ్చాయని జాతీయ స్థాయిలో తెలంగాణా పోలీస్ కు మంచి గుర్తింపు ఉందని, దేశంలోనే తెలంగాణ పోలీస్ అంటే చాలా గౌరవం ఉందని డైరెక్టర్ జనరల్ డా. అనీల్ కుమార్ పేర్కొన్నారు నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జాన్కంపేట్ శివారులోని పోలీస్ ట్రైనింగ్ సెంటర్ లో నూతన కానిస్టేబుళ్ల దీక్షంత్ పరేడ్‌కు ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ముందుగా శిక్షణ పొందిన కానిస్టేబుల్ల నుండి గౌరవ వందనం స్వీకరించి పరేడ్ ను వీక్షించారు. తరువాత వారితో ప్రమాణం చేయించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ... సమాజంలో పోలీసు వ్యవస్థ కీలకమైనదని, ప్రజల దైనందిన జీవితంలో రక్షణగా ఈ వ్యవస్థ 24 గంటలు పని చేస్తుందని,ప్రతీ ఒక్కరికీ ఆధునిక చట్టాలపై అవగాహన ఉండాలని అన్నారు.ఈసందర్భంగా 9 నెలల పాటు శిక్షణ పూర్తి చేసుకున్న 250మంది ఏఆర్ కానిస్టేబుళ్లకు అభినందనలు తెలిపారు. ప్రజల రక్షణ కోసం పోలీస్ వ్యవస్థను ఏర్పాటు చేసినప్పుడు వారి ఆశయాలు, అభిప్రాయాలు, అవస రాలకనుగుణంగా పని చేస్తూ ప్రజల మన్ననలను పొందాలని వారికి సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి కానిస్టేబుల్ ఆధునిక చట్టాలపై, సాంకేతికత పై ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకున్నప్పుడే ప్రత్యేక గుర్తింపు వస్తుందని వెల్లడించారు. కానిస్టేబుల్లలో 80 శాతం మంది గ్రాడ్యుయేట్లు, 20శాతం మంది పోస్టు గ్రాడ్యుయేట్లు ఉన్నారని, తమతమ విధులను సక్రమంగా బాధ్యతలతో నిర్వహిస్తారని ఆశిస్తున్నారు. ఈ ముగింపు కార్యక్రమం అనేది తమతమ జీవితాలలో గుర్తు పెట్టుకునే ఒక మంచి రోజని, ఇదిఒక మైలురాయి వంటిదని






అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 16 శిక్షణ కేంద్రాలలో ఒకేరోజు పాసింగ్ అవుట్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని,జాతీయ స్థాయిలో తెలంగాణ పోలీస్ కు దేశంలో మంచి గుర్తింపు ఉందని స్పష్టం చేశారు.ప్రతీఒక్కరూ తమతమ విధులు సక్రమంగా నిర్వహిస్తూ, మంచిప్రతిభ కనబర్చాలని, ఉద్యోగంలో రానిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఎక్కడ పని చేసినా జాతీయ సమగ్రతను కాపాడాలన్నారు. పోలీసుగా ప్రజల మాన, ప్రాణాలను కాపాడాలని ఇంతటితో ఆగకుండా ఉన్నత స్థాయి పరీక్షలు రాసి ఐఎఎస్, ఐపిఎస్ లుగా ఎదగాలని కోరారు.సమాజం ప్రతీ ఒక్కరిని గమనిస్తుందని,సమాజంలో ఉన్నత పౌరులుగా గుర్తింపు పొందేలా ఉండాలని అన్నారు. దీక్షాంత్ పరేడ్‌లో శిక్షణ కానిస్టేబుళ్ల ప్రదర్శన చాలా బాగుందని, శిక్షణ ఇచ్చిన సిబ్బందిని అభినందిస్తున్నానని,ప్రతీ సిబ్బందికి ఆర్థిక క్రమశిక్షణ అనేది అత్యంత ఆవశ్యకమని, సులువుగా డబ్బు సంపాదనమార్గాల వైపు చూడకుండా తమ తమ జీవితాలను ఆదర్శప్రాయంగా ఉంచుకోవాలని సూచించారు. మీరు పోలీసు ఉద్యోగంలోకి రావడానికి సహకరించిన మీతల్లిదండ్రు లందరినీ అభినందిస్తున్నానన్నారు.ఈ శిక్షణ కాలంలో ప్రతీఒక్కరికి కొత్త చట్టాలపై అవగాహన, ఫైరింగ్, దేహదారుఢ్యత,ఆత్మస్థైర్యంపై శిక్షణ ఇవ్వడం జరిగిందని, చట్టబద్ధమైన పౌరులుగా మీ సేవలను చూసి సమాజం గౌరవించేలా ఉండాలని కోరారు. పోలీసింగ్ కు ముఖ్యమైనది క్రమశిక్షణ అంతేకాకుండా పోలీస్ అంటేనే త్యాగనిరతి అని మీరు సమాజంలో నేరాలు కట్టడి చేస్తూ సమాజంలో చెడును నిర్మూలిస్తూ సమాజంలో పోలీస్ విధులు నిర్వహిస్తారని మీరు చేసే ప్రతీ పనిని సమాజంలో ప్రతీ ఒక్కరు గమనిస్తుంటారని అందుకే మీరు మంచి నడవడికతో పోలీసు ప్రతిష్టను పెంపొందించడానికి కృషి చేయాలన్నారు. అనంతరం శిక్షణలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించిన బెస్ట్ ఇండోర్ ఎ.రాజు, బెస్ట్ అవుట్ డోర్ ఎమ్. నరేష్, బెస్ట్ ఫైరర్ ఎ.క్రాంతి కుమార్ ,ఒవరాల్ చాంపియన్ కె. హర్ష వర్ధన్, పరేడ్ కమాండర్ జె.వాసు లకు డైరెక్టర్ జనరల్ చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఇంచార్జీ పోలీస్ కమీషనర్ సిహెచ్. సింధు శర్మ, సిటీసి ప్రిన్సిపాల్ కోటేశ్వర్ రావు, సిటిసి వైస్ ప్రిన్సిపాల్ సయ్యద్ మస్తాన్ అలీ,అదనపు డిసిపిలు ,7వ బెటాలియన్ అడిషనల్ కమాండెంటు, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్, స్పెషల్ బ్రాంచ్, సిసిఎస్, ట్రాఫిక్, సిసిఆర్బి ,ఎసిపిలు, సిఐలు, ఎస్సైలు స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు, రిజర్వుఇన్స్పెక్టర్స్ తోపాటు శిక్షణ పొందిన కానిస్టేబుల్ కుటుంబసభ్యులు హాజరయ్యారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యా బోధన



### ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించండి : మండల విద్యాధికారి శ్రీనివాస్





**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందిస్తుందని మండల విద్యాధికారి శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఆయన పట్టణంలోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల హాజరు నమోదు, వివిధ రికార్డులను, పాఠశాల పరిసరాలను, పని విధానాన్ని పరిశీలించారు. అదే విధంగా విద్యార్థులను పలు ప్రశ్నలను అడిగి, వారి మేధాశక్తిని పరీక్షించి, పాఠశాల పని తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని, విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్థికంగా నష్టపోకుండా, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, యూనిఫాం అందజేయడంతో పాటు మధ్యాహ్న భోజనం సైతం అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల ప్రతి ఒక్కరిపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, వారిలోని సృజనాత్మకను వెలిక్కి తీసే విధంగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసాచారి, ఉపాధ్యాయులు ఇన్నారెడ్డి, భీం పుత్ర శ్రీనివాస్, రవి, ఉమా లు పాల్గొన్నారు.

# నేతకానీల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:**

నేతకానీ మహార్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఆర్యవైశ్య భవనంలో నవంబర్ 23న నిర్వహించు నేతకానీ ల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని సంఘం జిల్లా ఇంచార్జ్ సునార్కర్ రాంబాబు, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు అనపర్తి యువరాజు లు కోరారు. గురువారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ఈ సభకు ముఖ్య అతిథిగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా దుర్గం రాజేష్ హాజరవుతున్నారని, నేతకానీ సమాజం ఈ సభను అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్రంలో ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనకబడిన నేతకానీ ల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి నేతకానీ కుల భాందువునిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నస్పూర్ మండల అధ్యక్షుడు దుర్గం శివరాం, జిల్లా నాయకులకు దుర్గం లింగయ్య, దుర్గం లక్ష్మి, విద్యార్థి, యువజన రాష్ట్ర నాయకులు జుమ్మిడి గోపాల్ చాపిడి విగ్నేష్ లు పాల్గొన్నారు.

# సైడ్ డ్రైనేజీల మున్సిపల్ శాఖ సహకరించాలి

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:**



పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా ప్రజల ప్రాణాల రక్షాణ నిమిత్తం కోల్ బెల్ట్ రహదారికి ఇరువైపులా నిర్మిస్తున్న డ్రైనేజీల నిర్మాణానికి మున్సిపల్ అధికారులు సహకరించాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. ఈమేరకు గురువారం పట్టణ మున్సిపల్ కార్యాలయంలో పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు నకు వినతిపత్రం అందజేశారు. జనసేన నాయకులు మాట్లాడుతూ, పట్టణ పాత బస్టాండ్ సిరి మెడికల్ షాప్ నుండి సమీకృత దుకాణాల సముదాయం వరకు నిర్మించనున్న డ్రైన్ నిర్మాణంలో అవకతవకలు జరుగుతున్నాయని, గతంలో పాత సిటీ ప్యాలెస్ హెూటల్ నుండి రామన్ కాలనీ వరకు 50 నుండి 55 ఫీట్లు డ్రైనేజీ రోడ్ కోసం కేటాయించారని, ప్రస్తుతం నిర్మిస్తున్న డ్రైనేజీ కొరకు 45 నుండి 48 సీట్ల వరకు రోడ్ కేటాయింపు చూస్తుంటే ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమే అని స్పష్టంగా కనిపిస్తుంది, ప్రస్తుతం నిర్మిస్తున్న డ్రైనేజీ కి సంబంధించిన కొలతలను ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మంథని నియోజక వర్గ ఇంఛార్జ్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నాయకుడు మాయ రమేష్, నాయకులు ఆశాది సురేష్, యాదగిరి ప్రసాద్, సిరికొండ సతీష్, బోనగిరి కిరణ్, మహేందర్ లు పాల్గొన్నారు.

# ఏసీబీ సోదాలు..

**టైమ్స్ఆఫ్ వార్త-సంగారెడ్డి జిల్లా:**




సంగారెడ్డి జిల్లా ఐలాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా గతంలో పనిచేసిన సచిన్ కుమార్ ఓ ఇంటి నంబరు కెటాయింపు కోసం మల్లేశ్ అనే వ్యక్తి వద్ద రూ.30వేలు లంచం డిమాండ్. అనంతరం రూ.15 వేలకు ఒప్పందం చేసుకుని కార్యదర్శి సచిన్ కుమార్ కు రూ.10 వేలు లంచం తీసుకుంటుండగా తీసిన వీడియోల ఆధారంగా సెప్టెంబర్ నెలలో ఏసీబికి మల్లేశ్ ఫిర్యాదు చేశారు. మల్లేశ్ ఫిర్యాదుతో ఏసిబి అధికారులు రంగంలోకి దిగారు. లంచం తీసుకున్నట్లు ఏసీబీ విచారణలో తేలటంతో సచిన్ ను అదుపులోకి తీసుకున్న అధికారులు. ఈ మధ్యకాలంలోనే అమీన్పూర్ మండలంలోని ఆరు గ్రామాలు, అమీన్పూర్ మున్సిపాలిటీలో కలపడం జరిగింది. గురువారం అమీన్పూర్ మున్సిపాలిటీకి వచ్చిన ఏసీబీ అధికారులు తమదైన శైలిలో విచారణ చేపట్టి సచిన్ కుమార్ పదవీకాలంలో ఐలాపూర్ లో ఇచ్చిన ఇంటి నంబర్ల జాబితాను సేకరించి, విచారణ చేపట్టారు. మీడియాతో పూర్తి వివరాలు వెల్లడించేం దుకు అధికారులు విముఖత చూపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఘనంగా అంతర్జాతీయ మత్స్యకారుల దినోత్సవం

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:**

వాడ బలిజ సేవా సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ మత్స్యకారుల దినోత్సవాన్ని జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బోడెంకి మత్స్యకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బోడెంకి చందు ముఖ్య అతిథిగా హాజరుకాగా, కార్యక్రమానికి బోడెంకి మహేష్ అధ్యక్షత వహించారు. ముందుగా సంఘం గౌరవ అధ్యక్షుడు ఎర్రోళ్ల మల్లయ్య సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం చందు మాట్లాడుతూ నవంబర్ 21న ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు మత్స్య కారుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుతున్నప్పటికీ, మత్స్య కారుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. ఇప్పటికీ మత్స్యకారులు విద్యా, వైద్య, రాజకీయ రంగాలలో వెనకబడి ఉన్నారని తెలిపారు. జిల్లాలో మత్స్యకారులు అంటే గంగపుత్ర, వాడబలిజ, బెస్త లు ఉన్నారని, వారి ఆర్థిక స్థితిగతులు మెరుగుపర్చడానికి ఎలాంటి షరతులు లేకుండా 100 శాతం సబ్సిడీతో ఐదు లక్షల రూపాయలు రుణం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు పైబడిన మత్స్యకారులకు పింఛన్ ఇవ్వాలని, జిల్లాలో మండల కేంద్రాల్లో మత్స్య మార్కెట్లు ఏర్పాటు చేయాలని కోరారు. పెండింగ్లో ఉన్న ఇన్సూరెన్స్, ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ వాడబలిజ కులానికి కుల ధృవీకరణ పత్రం అందించేందుకు అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గగ్గూరి రాజన్న, బోడెంకి కుమార్, చెవుల మధునయ్య, గగ్గూరి సత్తయ్య, చిక్కాల చంద్రయ్య, ఎర్రోళ్ల రాజేష్, గగ్గూరి తిరుపతి, బోడెంకి మనోజ్, బద్ది సంజయ్, రాజన్న, బోడెంకి రాజేష్, చిక్కాల సత్తయ్య లు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యలపై త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన

- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య
- కూకట్ పల్లి నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు..
- టీడబ్ల్యూజేఎఫ్ లో సభ్యులుగా చేరే జర్నలిస్టులకు సంఘం అన్ని విధాలుగా అండగా ఉంటుంది



**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**



జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, జర్నలిస్టుల పక్షాన నిలిచిన ఏకైక జర్నలిస్టుల సంఘం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్( టీడబ్ల్యూజేఎఫ్) అని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య అన్నారు. ట్రేడ్ యూనియన్ గా కార్మిక శాఖలో నమోదై ప్రభుత్వ గుర్తింపు పొందిన టీడబ్ల్యూజేఎఫ్ లో సభ్యులుగా చేరే జర్నలిస్టులకు సంఘం అన్ని విధాలుగా అండగా ఉంటుందని అన్నారు. గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, యూనియన్ లో చిన్న, పెద్ద భేదం లేకుండా, ప్రతి జర్నలిస్టుకు సభ్యత్వం, సమానత్వం కల్పించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ద్వారా హెల్త్ కార్డులు, అర్హులైన వారికి అక్రెడిటేషన్ కార్డులు ఇప్పించేందుకు ఫెడరేషన్ కృషి చేస్తుందని చెప్పారు. ముఖ్యంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఫెడరేషన్ పోరాటం చేస్తుందని, జిల్లా, మండల, నియోజకవర్గ కేంద్రాలలో ఇళ్ల స్థలాల సాధనకు పోరాటం చేయడానికి ఫెడరేషన్ సిద్ధమవుతుందని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందని, ఈ ప్రభుత్వంలో కూడా అలాగే జరిగితే పోరాటం చేయక తప్పదని అన్నారు. అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు త్వరలో పూర్తి చేసి రాష్ట్ర మహాసభలు పెద్ద ఎత్తున జరిపేందుకు సన్నద్ధమవ్వాలని, అదేవిధంగా రాష్ట్ర కేంద్రంతో పాటు జిల్లా, మండల, నియోజకవర్గ కేంద్రాలలో పనిచేస్తున్న జర్నలిస్టులు ఫెడరేషన్ లో సభ్యత్వం తీసుకుని తమ హక్కుల సాధన కోసం జరిగే పోరాటాల్లో భాగస్వాములు కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఫెడరేషన్ బలంగా ఉందని, త్వరలో అన్ని నియోజకవర్గాల్లో మహాసభలు పూర్తి చేసి జిల్లా మహాసభను విజయవంతంగా జరపాలని కోరారు. సీనియర్ జర్నలిస్టు కట్టెల మల్లేశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు పద్మారెడ్డి, జిల్లా కోశాధికారి బెలిదె అశోక్, కుత్బుల్లాపూర్ అధ్యక్ష, కార్యదర్శులు గడ్డమీది అశోక్, శంకర్, కూకట్ పల్లి జర్నలిస్ట్ లు, తదితరులు పాల్గొన్నారు...

# చదరంగం పోటీలను విజయవంతం చేయండి


**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని జిల్లా కేంద్రమైన పట్టణంలోని ప్రభుత్వ టీడబ్ల్యూ మోడల్ స్పోర్ట్స్ బాలికల పాఠశాలలో నవంబర్ 24న నిర్వహించూ 7వ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఓపెన్ టు ఆల్ చదరంగం పోటీలను చదరంగం క్రీడాకారులు సద్వినియోగం చేసుకుంటూ, విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర చెస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండి సిరాజ్ ఉర్ రెహమాన్, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా చదరంగం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఈగ కనకయ్య లు గురువారం ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ చెస్ అసోసియేషన్, మంచిర్యాల జిల్లా చెస్ అసోసియేషన్, కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.5 వేల నగదు పారితోషకంతో టోర్నమెంట్ నిర్వహిం చడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీలు స్విస్ లీగ్ పద్ధతిలో నిర్వహించడం జరుగుతుందని, అండర్- 9, 11, 13, 14, 15 విభాగాల నుండి టాప్ 20 బహుమతులు, గెలుపొందిన క్రీడాకారులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. క్రీడాకారులకు ఉచిత భోజన సదుపాయం కల్పించడం జరిగిందని, పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు చెస్ సెట్స్ తీసుకు రాకూడదని, అందరికీ చెస్ బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందని సూచించారు. మరిన్ని వివరాలు అసోసియేషన్ ఆసిఫాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి, చీఫ్ ఆర్బిటార్ అంబాల కల్పనా, ఎం శృతి సెల్ నెంబర్ 8978146456 ను సంప్రదించాలని సూచించారు.




# పోషం కుటుంబానికి అండగా ఆటో కార్మిక సేవా సమితి

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని నార్లాపూర్ గ్రామానికి చెందిన ఏనుగు పోషం గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో గాయపడి, పేదరికంతో బాధపడుతున్న పోషం కుటుంబానికి ఆటో కార్మిక సేవ సమితి అండగా నిలిచింది. నార్లాపూర్ లోని పోషం స్వగృహంలో గురువారం ఆటో సేవా సమితి చైర్మన్ నేరెళ్ల వెంకటేష్ పోషక కుటుంబ సభ్యులకు 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ, పోషం గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, వెన్నుపూస ఎముకలు విరగడం వలన అతని కుటుంబం పేదరికంతో జీవనం కొనసాగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి గౌరవ చైర్మన్ మొయ్య రాంబాబు, సభ్యులు సముద్రాల శ్రీనివాస్, సూరం శ్రీనివాస్, పంబాల శ్రీనివాస్, మామిడాల సారయ్య, ఏదులపురం రాజు, ఆకుల శ్రీనివాస్, పాల రమేష్, కొప్పుల సంజీవ్, జనార్ధన్, ఐ రమేష్, దుర్గం రవి లు పాల్గొన్నారు

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శుక్రవారం,
22-11-2024



## తహసీల్దార్‌కి డియస్పి వినతిపత్రం



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

తాసిల్దార్ కి డిఎస్పి వినతి పత్రం అందించింది. మాక్లూర్ మండల మండల తాసిల్దార్ కి, ధర్మ సమాజ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు విశ్వనాథన్ మహారాజ్ ఆదేనుసారం, ఎస్సీ ఎస్టీ, బీసీ, డీఎస్సీ, ఆర్ఎం, అభ్యున్నతికై,ధర్మ సమాజ్ పార్టీ ఈ ప్రభుత్వాని ముందు, ఐదు డిమాండ్లు ఉంచబోతుంది, విద్య, వైద్య, ఉపాధి,భూమి, ఇల్లు,ప్రజలకు అందించాలని, ధర్మ సమాజ్ పార్టీ, మాక్లూర్ మండల తాసిల్దార్ కు వినతిపత్రం అందించింది. పేద ప్రజలకై, బి సి, ఎస్ టి, ఎస్ సి, ఈ బీసీల యొక్క శ్రమతో,వారు కట్టే పనులతో, ప్రభుత్వ నడుస్తున్నదికాబట్టి, ప్రజలకు నాణ్యమైన,అత్యధికమైన వసలతో మంచి వైద్య, పనికి తగ్గ మంచి వేతనంతో ఉపాధి, నివసించడానికి నాలుగు గదులు ఇల్లు,చేసుకోవటానికి అర్హులైన సాగింటితో కూడిన ఎకరాం భూమి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ స్తున్నామని,లేనిపక్షంలో వేలాది మందితో రోడ్డుపైకి వచ్చి చేయపట్టే కార్యక్రమాలు ఉంటాయని తెలియజేస్తున్నామని, వినతిపత్రంలో పేర్కొన్నారు . కార్యక్రమంలో మండల డీస్పీ అధ్యక్షులు కిషన్ తోపాటు, జిల్లా నాయకులు రమేష్, శ్రీహరి, నర్సయ్య,భూమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అదృశ్యమైన విద్యార్థినిల ఆచూకీ లభ్యం...

### ఎంతో చాకచక్యం గా చీరాల సూర్యలంక బీచ్ వద్ద పట్టుకున్న పోలీస్‌లు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ఇంటి నుంచి పాఠశాలకు వెళ్లిన ఇద్దరు విద్యార్థినీలు అదృశ్యమయ్యారన్న వార్త వారి కుటుంబాల్లో తీవ్ర ఆందోళన గురి చేసింది. ఈ సంఘటన గురువారం కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం... కూకట్ పల్లి వివేకానంద నగర్ లోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో లక్ష్మి దుర్గ, హారిక లు 8వ తరగతి చదువుతున్నారు. రోజు మాదిరిగానే బుధవారం స్కూల్ కు వచ్చిన ఇద్దరు విద్యార్థులు తిరిగి ఇంటికి రకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యాన్ని అడిగారు. ఈ విషయమై విద్యార్థుల తల్లిదండ్రులు కూకట్పల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.పోలీసులు కిడ్నాప్ కేస్ నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. సమీపంలోని సీసీ కెమెరాలు పరిశీలించగా సాయంత్రం స్కూలు విడిచిపెట్టిన అనంతరం బయటికి వచ్చిన దుర్గ, హారికలు పక్కనే నిర్మాణంలో ఉన్న భవనంలోకి వెళ్లినట్లు గుర్తించారు. అప్పటికే తమతో పాటు తెచ్చుకున్న బట్టలను మార్చుకున్నారు. అక్కడి నుంచి ఇద్దరు బయటికి వెళ్లారు. తరచూ ఇరువురు సూర్యలంక బీచ్ వెళ్లాలని తరగతి రూమ్ లో చర్చించుకునే వారని పోలీస్ విచారణలో తెలిసింది. దుర్గ, హారికలు చీరాల సూర్యలంక బీచ్ కి వెళ్లి ఎంజాయ్ చేసినట్లు సమాచారం. కూకట్పల్లి పోలీసులు విద్యార్థులను తీసుకువచ్చేందుకు వెళ్లినట్లు తెలిసింది. వారు వస్తే పూర్తి సమాచారం తెలుస్తుందని కూకట్పల్లి ఏసీపీ శ్రీనివాస్ రావు తెలిపారు...

# ప్రజలకు ఇబ్బంది కాకుండా వీలైనంత పనులను పూర్తి చేయాలి

### రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ రోజాదేవి రంగారావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ కి సంబంధించిన వడ్డేపల్లి ఎంక్లేవ్ సబ్ స్టేషన్ నుండి హెచ్ పి పెట్రోల్ బంక్ బాలకృష్ణ నగర్ వరకు వరకు జరుగుతున్న సిమెంటు రోడ్డు పనులను ట్రాఫిక్ సిఐ ముత్తు యాదవ్, హెచ్ ఏం డబ్ల్యూ ఎస్ అధికారులు, జీహెచ్ ఏం సి అధికారులు, టీజీఎస్ పిడీసీపి ల్ అధికారులు,కాలనీ వాసులు తో కలిసి పరిశీలించిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ రూట్ లో నిత్యం హెవీ ట్రాఫిక్ ఉంటుంది కావున ఈ రోడ్ లో ఉన్న ట్రాఫిక్ సంబంధించిన సమస్యలు, హెచ్ ఏం డబ్ల్యూ ఎస్ ఎస్‌బి కు సంబంధించిన శివరేజ్ లైన్స్, మ్యాన్ హెూల్ రిపేర్లు, టీజీఎస్ పి డీసీపి ల్ సంబంధించిన పోల్స్ షిఫ్టింగ్ సమస్యలు ఉన్నవి కావున అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఇబ్బంది కాకుండా వీలైనంత తొందరగా నాణ్యతతో కూడిన సిమెంట్ రోడ్డు వేయవలసిందిగా జిహెచ్ఎంసి అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఏం డబ్ల్యూ ఎస్ ఎస్ బి మేనేజర్ అమీరుద్దీన్ , టీజీఎస్ పి డీసీపిఎల్ ఏఈ పీరు నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ సూర్యం, బాలకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నాగేశ్వరరావు , శ్రీనివాస్ రెడ్డి , రమణ, విక్రమ్, ప్రవీణ్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన కళాయాత్ర

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి



మండల కేంద్రంలో తొండ, తటిపాముల గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి ఆరు గ్యారెంటీలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కు గ్యాస్ సిలిండర్, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, స్కిల్ యూనివర్సిటీ, రెసిడెన్షియల్ స్కూలు, రైతుకు రెండు లక్షల రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత కరెంటు, యువతకు ఉద్యోగాలు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్స్ స్వయం సహాయక సంఘాలకు నిధులు గిరిజన శిక్షణ ఉపాధి కేంద్రాలు ఎన్నో రకాల అభివృద్ధి పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు ప్రవేశపెట్టినటువంటి పథకాలను తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు కళారూపాల ద్వారా జిల్లా నలుమూలల ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై కళా ప్రదర్శనలు చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండలం ఎంపీవో భీమ్ సింగ్, మున్సిపాలిల్ బిల్ కలెక్టర్ మామిడి రాములు, సిహెచ్ పరశురాములు, పాల్వాయి వెంకన్న, తొండ కార్యదర్శి యాకుబ్ రెడ్డి, తాటిపాముల కార్యదర్శి రాజు ,సాంస్కృతిక సారధి టీం లీడర్ ఈర్ల సాయి, గడ్డం ఉదయ్ ,వెన్నెల ,నాగరాజు, పాలకుర్తి శ్రీకాంత్ ,మాగి శంకర్, పాక ఉపేందర్, మేడిపల్లి వేణు, గజ్జి మంజుల, సిరిపాంగి రాధ, మల్లెపాక శిరీష, ఆశా కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులని, సమాజాన్ని తీర్చిదిద్దగల మహా శక్తి ఉపాధ్యాయుల చేతుల్లో ఉంది

### సరస్వతీ విద్యామందిర్ పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించిన శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్మన్ ఇందుమతి శ్రీరంగం



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో చందానగర్ లోని సరస్వతీ విద్యామందిర్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు పాఠశాల సిబ్బందికి శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్మన్ ఇందుమతి శ్రీరంగం చేతులమీదుగా వస్త్రాలు అందచేశారు. అనంతరం వ్యాసరచన, కవిత్వం, ప్రశ్నావినోదము లాంటి విభిన్నపోటీలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకి బహుమతులు, బిస్కెట్లు, ఫ్రూట్ జ్యూస్ అందచేశారు. ఈ సందర్భంగా ఇందుమతి శ్రీరంగం మాట్లాడుతూ విద్యార్థి దశలో మన జీవితంలో అతి ముఖ్యమైన వారు తల్లిదండ్రులు, గురువులేనని, విద్యార్థులని, సమాజాన్ని తీర్చిదిద్దగల మహా శక్తి ఉపాధ్యాయుల చేతుల్లో ఉందని అన్నారు. సరైన విద్యతోనే రేపటి సమాజాన్ని నిర్మించవచ్చునని అన్నారు. సుసంపన్నమైన దేశం కోసం సిద్ధమవుతున్ననేటి బాలలే రేపటి జాతి రత్నాలని వాఖ్యానించారు. విద్యార్థులు చిన్నతనం నుండే క్రమశిక్షణను అలవర్చుకోవాలన్నారు. సరైన పద్దతిలో చదువుకున్నప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. విద్యార్థులు గురువుల పట్ల గౌరవంగా ఉండి, ఎప్పటి పాఠాలను అప్పుడే చదివినప్పుడు మంచి ఫలితాలు వస్తాయన్నారు. అలాగే శ్రీరంగం ఫౌండేషన్ తరపున పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించే విద్యార్థులకు ఉపకార వేతనం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన భారతి స్వచ్ఛంధ సంస్థ కమిటీ సభ్యుడు నరేంద్రప్రసాద్, విశ్రాంత ప్రత్యేక మెట్రోపాలిటీ మేజిస్ట్రేట్ ఎం.ఎం.విజయ జ్యోతి, అడ్వకేట్ రజిని, రూపయాచంద్ర, సంధ్య ఆకూరి, కందగట్ల కవిత రెడ్డి, పాఠశాల కమిటీ సభ్యులు నాగభూషణరావు, రాంచంద్రా రెడ్డి,శ్రీరంగం ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయంలో హుండీ లెక్కింపు..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని నడి ఊర్ల హనుమాన్ ఆలయంలో గురువారం హుండీని లెక్కించారు.పట్టణ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో హుండీని లెక్కించగా 7వేల ఒక వంద 15రూపాయల ఆదాయం వచ్చిందన్నారు. వచ్చిన ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి ఖర్చు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గంగాధర్ రావ్ పట్వారీ,కమిటీ సభ్యులున్నారు.



# కార్మికులకు ఆపదలో అండగా రవిసింగ్...

### భవన నిర్మాణ కార్మికులకు రావలసిన వేతనం ఇప్పించిన బిఆర్‌టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శేరిలింగపల్లి"ఎస్ ఎం ఆర్ బిల్డింగ్ కొండాపూర్ మసీద్, బండ హైదరాబాద్ శేర్లింగంపల్లి నియోజ కవర్గం ఏరియాలో రాహుల్,అర్మేంద్ర కుమార్, మనీష్, అనే భవన నిర్మాణ కార్మికులు కాంట్రాక్టర్ శివ దగ్గర గత కొన్ని సంవత్సరాల నుండి పని చేస్తున్నారు. వాళ్లకు గత సంవత్సరం 2023 డిసెంబర్ నెల వేతనం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతూ నిర్లక్ష్యం చేస్తూ ఏదోరకంగా మభ్యపెడుతూ కార్మికులను పంపించేవారు...కార్మికులకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి భవన నిర్మాణ కార్మికుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ ఆఫీస్ వద్దకు వెళ్లి భవన నిర్మాణ కార్మికులకు జరిగిన అన్యాయం చెప్పుకున్నారు.. ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన, ఎస్ఎంఆర్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కాంట్రాక్టర్ శివ తో, మాట్లాడి భవన నిర్మాణ కార్మికులకు రావలసిన గత సంవత్సరం డిసెంబర్ నెల వేతనం గురించి పలుమార్లు చర్చించి, కార్మికులకు రావలసిన మొత్తం వేతనం 85000/-వేల రూపాయలు ఇప్పించడం జరిగింది... భవన నిర్మాణ కార్మికులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి మా తరపున, మా కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు...ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మె నోటీసు అందజేసిన సమగ్ర శిక్ష ఉద్యోగులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఏవో, జిల్లా విద్యా శాఖ అధికారికి సమ్మె నోటీస్ అందజేశారు. నిజామాబాద్ జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘ గత సంవత్సరం ప్రస్తుత ముఖ్యమంత్రి, అప్పటి టీపీసీసీ అధ్యక్షుడు శ్రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, నేటి నుంచి 15 రోజులలో ప్రభుత్వం చర్చలకు పిలిచి హామీలు నెరవేర్చాలని, డిమాండ్ చేస్తూ లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్షలోని అన్ని విభాగాలు నిరవధిక సమ్మె చేస్తామన్నారు. సమ్మె నోటీస్ అందించిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కే. రాజు, గౌరవాధ్యక్షుడు అశ్రఫ్ అలీ, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కే. భూపేందర్, జిల్లా కోశాధికారి ప్రసాద్, ఎమ్. ఐ. ఎస్. కోఆర్డినేటర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రాజు, సి ఆర్ పి అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అంబదాసరావు, కంప్యూటర్ ఆపరేటర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పవిత్రన్, పి టి ఐల సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్, డిపిఓ స్టాఫ్ పుష్ప, రవి, జాన్, సత్యపాల్, బోధన్ డివిజన్ అధ్యక్షుడు యూసుఫ్ అలీ, సాంస్కృతిక కార్యదర్శి బాబు, సమగ్ర శిక్ష ఉద్యోగులు నితిన్, రాజేశ్వర్, శివ, రఘు, మతిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఆదర్శ్ ఓబీసీ గ్లాసెస్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ పోస్టర్ ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఆదర్శ్ ఓబీసీ గ్లాసెస్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ 5వ తారీకు ఉదయం 11 గంటలకు జంతర్ మంతర్ లో ధర్నా అనంతరం మధ్యాహ్నం భోజనం కార్యక్రమం తర్వాత సాయంకాలం ఐదు గంటలకు స్పీకర్ హాల్ అన్నెక్స్ కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ న్యూఢిల్లీ లో సమావేశం నిర్వహించే సమావేశానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం కూకట్ పల్లి మూసాపేట్ లోని కాంగ్రెస్ పార్టీ ఓ బి సి వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్ కార్యాలయంలో, తెలంగాణ బీసీ వికాస్ సమితి రాష్ట్ర అధ్యక్షులు బాశెట్టి నర్సింగరావు, బీసీ ఫ్రిటరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ జనాభా ప్రతిపదన రిజర్వేషన్లు కల్పించాలని, 50% ఉన్న లాక్ ని ఎత్తివేయాలని, దేశవ్యాప్తంగా కులగణన జరగాలని, బిసి రిజర్వేషన్లు అన్ని రంగాల్లో ప్రవేట్, పబ్లిక్, ఐటీ, జుడీషియల్, చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్లతో ఢిల్లీలో నిర్వహించే కార్యక్రమానికి బీసీ నాయకులు అన్ని రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు, ఈ కార్యక్రమంలో మూసాపేట్ విశ్వబ్రాహ్మణ అధ్యక్షులు అశోక్ చారి, గౌరవ అధ్యక్షులు తోట సత్యనారాయణ, బిజెపి మూసాపేట్ డివిజన్ అధ్యక్షులు మనోహర్, సనత్ నగర్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే వెంకటేష్ యాదవ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బీసీ సంక్షేమ సంఘం బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ, కాంగ్రెస్ పార్టీ కూకట్పల్లి ఓబిసి అధ్యక్షులు తూము సంతోష్, మూసాపేట్ గౌడ సంఘ అధ్యక్షుడు శేఖర్ గౌడ్, ఆరెకటిక అధ్యక్షులు జోరాపురి అశోక్, సూర్యనారాయణ, రాజు ముదిరాజ్, పండిత్ రావు, అవినాష్, టింకు, శ్రీకాంత్, కుమార్, తదితరులు పాల్గొన్నారు...

# చికిత్స పొందుతూ యువకుని మృతి..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామానికి చెందిన బండారు సాయి (30) అనే యువకుడు కుటుంబ కలహాలతో జీవితంపై విరక్తి చెంది గతవారం రోజుల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు.సమాచారం అందుకొన్న కుటుంబీకులు హుటాహుటిన నిజామాబాద్ పట్టణంలోని ఓప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.అయితే పరిస్థితి విష మించడంతో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
22-11-2024


## దివ్యాంగుల్లో నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు

# ప్రభుత్వం క్రీడలు నిర్వహిస్తోంది

### జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అంకిత్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



దివ్యాంగ విద్యార్థులకు చదువుతో పాటు క్రిడలు ఎంతో ముఖ్యం అని, వారిలో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ప్రభుత్వం ఈ క్రీడలు నిర్వహిస్తుందని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అంకిత్ అన్నారు. దివ్యాంగుల్లో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడానికి వారిలో మానసిక ఉల్లాసం కలిగించడానికి దివ్యాంగుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన దివ్యాంగులకు జిల్లా మహిళా శిశు దివ్యాంగ వయోవృద్ధుల, ట్రాన్సజేండార్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యంగా విద్యార్థినీ విద్యార్థులకు వివిధ రకాల క్రీడలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులకు కూడా చదువుతో పాటే అన్ని రంగాల్లో తోపాటు క్రీడల్లో కూడా చక్కని ప్రతిభను రాణిస్తారని అన్నారు. రవీంద్ర జైన్ అంధుడు అయినప్పటికి ఆయన స్వరకర్తగా గేయ రచయితగా, గాయకుడుగా రామాయణ సీరియల్ కి పనిచేసారని, మనందరం చందు ఛాంపియన్ సినిమా చూడాలని, అది ఒక దివ్యంగుడికి సంబందించిన సినిమా అని, ఒక దివ్యంగుడు పారలింపిక్ లో స్వర్ణ పథకం సాధించాడన్నారు. దివ్యంగులు తాము దివ్యంగులమని ఆత్మన్యునత భావానికి గురి కాకుండా మనోధైయిర్యముతో ముందుకు సాగాలన్నారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బీ మాట్లాడుతూ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం 2024 సంవత్సరంలో భాగంగా గురువారం విభిన్న ప్రతిభావంతుల క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నట్లు అయన తెలిపారు. ఈ క్రీడల్లో దివ్యంగులకు వివిధ రకాల పోటీలనునిర్వహించనున్నట్లు తెలిపారు. అందులో క్యారం, రన్నింగ్, షాట్ పుట్, చెస్ క్రీడలను నిర్వహించనున్నట్లు ఆమె వివరించారు. ఇందులో గెలుపొందిన క్రీడాకారులకు డిసెంబర్ 3వ తేదీన బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. ఈ క్రీడల్లో పాల్గొనేందుకు జిల్లాలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రికన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మానసిక దివ్యంగుల పాఠశాల, అందుల పాఠశాలలకు చెందిన దివ్యంగులు, గ్రేసీ ఆర్గనైజేషన్, ఏపీ ఫోరానికి చెందిన పాఠశాల విద్యార్థులుక్రీడల్లో పాల్గొనడం జరిగిందన్నారు. సాధారణ వ్యక్తుల కంటే ఈ క్రీడల్లో మానసిక దివ్యంగా విద్యార్థులు ఎంతో అద్భుతంగా ఆటలు ఆడారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమ శాఖ సుపెరిండెంట్ ఇందిరా, స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి ఏపీఫోరం సెక్రెటరీ స్వరూప, గ్రేసీ డెప్ స్కూల్ నిర్వాహకురాలు శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

### నీలం మధు ముదిరాజ్..

### ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌లో సంప్రదాయ మత్స్యకారుల మహాసభ..

టైమ్స్ఆఫ్ వార్త-కొల్లాపూర్:



మత్స్యకారుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకొని కొల్లాపూర్ నియోజకవర్గం కొల్లాపూర్ పట్టణం ఎస్ఎమ్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సాంప్రదాయ మత్స్యకారుల 8వ మహాసభలో స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ పగిడీల శ్రీనివాస్ తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దకొత్తపల్లి చౌరస్తా నుండి సభా ప్రాంగణం వరకు డప్పు చప్పులతో, భారీ ర్యాలీతో నీలం మధు కు నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ.... నీలి విప్లవంతోనే మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నిండుతాయన్న తలంపుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. గత ప్రభుత్వాలు కేవలం ఓటు బ్యాంకు గానే చూసిన మత్స్యకారులను రేవంత్ ప్రభుత్వం గుర్తించి గౌరవిస్తుందన్నారు. ఆ దిశగానే చెరువుల సంరక్షణకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి హైడ్రాను ఏర్పాటు చేసి చెరువుల పరిరక్షణకు కృషి చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగననతో ముదిరాజులకు రాజకీయంగా అవకాశాలు పెరగడంతో చట్టసభల్లో మన వానిని వినిపించే అవకాశం లభించనుందన్నారు. ఇప్పటికే ముదిరాజులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని త్వరలో మన సమస్యలకు పూర్తి పరిష్కారం లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మన జాతిని గౌరవించి జాతి అభ్యున్నతి కోసం సహకరిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ముదిరాజ్ సోదరులంతా స్థానిక ఎన్నికల్లో సహకరించి కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు వాకిటి ఆంజనేయులు, ఏడీ రజని, మల్లికార్జున్, కొల్లాపూర్ మత్స్యశాఖ వైస్ చైర్మన్ సొప్పరి మల్లయ్య, సొప్పరి వెంకటస్వామి, నాగరాజు, మాజీ వైస్ ఎంపీపీ వెంకటస్వామి, మల్లయ్య, మత్స్యశాఖ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రత నియమాల మీద పవర్ పాయింట్ ప్రజెంటేషన్..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



ప్రయాణాల సమయంలో రోడ్డు భద్రతపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ సూచించారు.బోధన్ పట్టణం రాకాసి పేట్ లో గల బీసీ వసతి గృహంలో పోలీస్ శాఖ,రవాణా శాఖ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ హెల్మెట్‌లే కుండా ప్రయాణించడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం,సీటు బెల్టు ఉపయోగించక పోవడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయన్నారు.మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ రోడ్డుపై భద్రత అవగాహనా, మైనర్ డ్రైవింగ్, విత్‌అవుట్ డ్రైవింగ్ లైసెన్స్, ట్రిపిల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్, వాహన పార్కింగ్ గురించి మొదలగు అంశాలను విద్యార్థులకు వివరించారు.ప్రతి రోజు మూడు నాలుగు నిమిషాలకు ఒకరు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు.ఈ విషయాలను విద్యార్థులు తమ తల్లిదండ్రులతోపాటు ఇతరులకు కూడా అర్థమయ్యేలా చెప్పాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ వెంకటనారాయణ,ఆర్మూర్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వివేకానంద రెడ్డి, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారి అధికారిని లలిత,అసిస్టెంట్ అధికారి నర్సయ్య పాల్గొన్నారు.

## జి.ఓ.నెం.29 రద్దు చేయాలి

### పి.డి.ఎస్.యు. జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ డిమాండ్

### తెలంగాణ యూనివర్సిటీ గ్రంథాలయం ముందు నిరసన

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




తెలంగాణ రాష్ట్రంలోని గ్రూప్-1 నియామకాల భర్తీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీ వర్గాల అభ్యర్థుల ఉద్యోగ అవకాశాలను దెబ్బతీసే జి.ఓ. నెంబర్. 29 రద్దు చేయాలని, జీవో నెంబర్ 55ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ యూనివర్సిటీ గ్రంథాలయం ముందు పీ.డీ.ఎస్.యు. విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా పీ.డీ.ఎస్.యు. జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ తక్షణమే జీవో నంబర్ 29 రద్దు చేయాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థులకు అన్యాయం జరగకుండా జీవో 55 పునరుద్ధరించి ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజకీయ బేషజాలాలకు పోకుండా గ్రూప్-1 అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేయడానికి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థులతో చర్చలు జరపాలని కోరారు. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్స్ అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తే భారీ మూల్యం చెల్లించుకుంటారన్నారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీ వర్గాల ఉద్యోగ అవకాశాలను దెబ్బతీయాలని చూస్తే రేవంత్ రెడ్డి సర్కార్ తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 29 రద్దు చేసిన తర్వాతనే గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ అనుసరించిన విధానాలను అనుసరిస్తూ దుందుడుకు స్వభావంతో పోవడానికి పోతే తగిన గుణపాఠం తప్పదు అన్నారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యార్థి, గ్రూప్-1 ఇతర నిరుద్యోగ అభ్యర్థులతో కలిసి పెద్ద ఎత్తున సంఘటితంగా ఉద్యమిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు సాయిబాబా, రమేష్, రాజు, గ్రూప్స్ అభ్యర్థులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జైతపూర్‌లో ఘనంగా శ్రీమహాలక్ష్మి ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఎడపల్లి మండలంలోని జైతాపూర్ గ్రామంలో గత మూడు రోజులుగా కొనసాగుతున్న శ్రీమహాలక్ష్మి ఆలయ ప్రారంభోత్సవం,విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు గురువారంతో ఘనంగా ముగిసాయి.ఈ మేరకు గురువారం తెల్లవారుజామున శ్రీమహాలక్ష్మి విగ్రహ ప్రతిష్ఠాపన, యంత్ర, శిఖర ప్రతిస్థాపన కార్యక్రమాలు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామస్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉదయం నుండి ఆలయంలో యంత్ర ప్రతిష్ట ,స్థాపిత దేవత పూజనం,హవనం,బలిప్రదానం,శిఖరం,బలిప్రతిష్ఠ పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయం వద్ద యజ్ఞ హోమాలు చేపట్టారు.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భారీగా పాల్గొన్నారు.

## 9 నుంచి అసెంబ్లీ?

హైదరాబాద్ : అసెంబ్లీ సమావేశాలు డిసెంబర్ 9వ తేదీ నుంచి ప్రారంభం కానున్నట్టు అధికారిక వర్గాల సమాచారం. ఈ సమావేశాల్లో పలు చట్టాల ఆమోదానికి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. అందులో భాగంగా కొత్త ఆర్ఓఆర్ చట్టాన్ని ప్రభుత్వం ఆమోదించనుంది. దీంతోపాటు కులగణన సర్వేపై కూడా ఈ సమావేశాల్లో చర్చించనుంది. ఈ సర్వే ఆధారంగా బిసి రి జర్వేషన్ల అంశంపై ప్రభుత్వం కీలక ప్రకటన చేసే అవకాశం ఉన్నట్టుగా సమాచారం. అసెంబ్లీ సమావేశాలకు ముందుగానే కొండపోచమ్మ సాగర్ దగ్గరలోని మాజీ మంత్రి హరీష్ రావు ఫాంహౌస్ విచారణ జరిపించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టుగా తెలిసింది. డిసెంబర్ 7వ తేదీతో ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి కానుంది. ఆలోపే మంత్రివర్గ విస్తరణ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్టు గా సమాచారం. అయితే మహారాష్ట్ర ఎన్నికల ఫ లితాల తర్వాతే మంత్రివర్గ విస్తరణ ఉంటుందని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నా, ఆలోపే మంత్రివ ర్గ విస్తరణ జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రస్తుతం నిజామాబాద్, ఆదిలాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు మంత్రి వర్గంలో ప్రాతిని ధ్యం లేదు. ఈ జిల్లాకు చెందిన నాయకులను కేబినెట్‌లోకి తీసుకునే అవకాశం ఉన్నట్టుగా తెలిసిం ది. మరోవైపు పంచాయతీ ఎన్నికలపై కూడా ప్రభు త్వం కసరత్తు చేస్తోంది. జనవరిలో ఈ ఎన్నికలను నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. పంచాయతీ ఎన్నికలకు ముందుగానే ఆసరా పెన్షన్ కిం ద ఇచ్చే మొత్తాన్ని పెంచడంతో పాటు రైతు భరో సా పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం స న్నాహాలు చేస్తోంది. ఎన్నికలకు ముందు పెన్షన్ పెంచితే ప్రభుత్వానికి మంచి పేరుతో పాటు పార్టీ కి మైలేజీ వస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

## ముప్కాల్ లో టీఎన్జీవో సభ్యత్వ నమోదు

### ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు సుమన్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




నిజామాబాద్ ముప్కాల్ లో టీఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ ఆధ్వర్యంలో ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. టిఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఎస్సారెస్పీ టీఎన్జీవో యూనిట్ ఆధ్వర్యంలో ముప్కాల్ రైతువేదికలో ఏర్పాటు చేసిన టిఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు సుమన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై సభ్యత్వ నమోదు ప్రాముఖ్యతను తెలియజేసి, యూనిట్ ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. టీఎన్జీవో జిల్లా కార్యాలయం లో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసినట్టుగా తెలియజేస్తూ సమస్యలు ఏమైనా ఉంటే వాటిని రెండు లేదా మూడు రోజుల్లో సమస్యలను విడతలవారీగా పరిష్కరించుటకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగులందరూ సంఘటితమై ఉద్యోగుల హక్కుల సాధన కొరకై కృషి చేద్దామని తెలియజేశారు. అనంతరం టీఎన్జీవో నూతన జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా యూనిట్, వివిధ శాఖల పక్షాన సుమన్ కుమార్ ను, జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ ను శాలువాతో ఘనంగా సన్మానించి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో కేంద్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు, జాకీర్ హుస్సేన్, జాఫర్ హుస్సేన్, ఉమా కిరణ్, మాణిక్యం, నిరంజన్ గౌడ్, ఎస్సారెస్పీ యూనిట్ మాజీ అధ్యక్షుడు జాన్ సుభాకర్, టీఎన్జీవో ముఖ్య సలహాదారులు, వనమాల సుధాకర్, టీఎన్జీవో ఆర్మూర్ యూనిట్ పక్షాన శశికాంత్ రెడ్డి, వెటర్నని శాఖ తరపున గంగరాజు, వివిధ శాఖల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# పెరిగిన ధరలకు వ్యతిరేకంగా ఉద్యమించండి

### కార్మిక, రైతు సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



కేంద్ర ప్రభుత్వ కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక, రైతు, వ్యవసాయ కూలీ సంఘాల ఐక్య కార్యకరణ కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు కార్యాలయం, హమాల్ వాడీలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. దాసు, ఏఐకేఎస్ రాష్ట్ర నాయకులు కంజర భూమయ్య, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు. రైతు ఉద్యమ సమయంలో దేశ రైతాంగానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలన్నారు. ఉచిత నాణ్యమైన విద్యా, వైద్యం అందించాలన్నారు. ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించి చర్యలను ఆపాలన్నారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. ఉద్యోగ ఆరోగ్య భద్రత కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 26న దేశవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఈనెల 26న జరిగే నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్కేయం జిల్లా బాధ్యులు వి. ప్రభాకర్, ఏకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి భాస్కర్, ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, ఏఐపీకేఎస్ జిల్లా అధ్యక్షుడు సాయన్న, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ బాబు, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్, వివిధ రంగాల నాయకులు గంగారెడ్డి, రాజేశ్వర్, శివకుమార్, గణేష్, సాయిబాబా, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 22-11-2024


# కాంగ్రెస్‌లో అసమ్మతి సెగలు?

(మొదటి పేజీ తరువాయి)..

నియమించకపోవడం విశేషం, ఇప్పటికీ అయా నియోజకవర్గాల ఎమ్మెల్యే లే వారి ఇష్టానుసారం బిజెపి, బి ఆర్ ఎస్ నాయకులు వారి స్వార్థ రాజకీయాల కోసం పార్టీ మారే వారిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం జరుగుతుంది. అంతేగాక ఒకపక్క నియోజకవర్గాలలో పార్టీ ఎమ్మెల్యేలే సఖ్యతగా లేకపోవడం విశేషం. ఈ క్రమంలో టిపిసిసి అధ్యక్షులు ఇప్పటికైనా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో సమావేశం ఏర్పాటు చేసి వారు ఉత్సవ విగ్రహాల లేక పార్టీ సంక్షేమం, సంస్థగతంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం కోసం పాటుపడే జిల్లా పార్టీ అధ్యక్షులా? తేల్చుకోవాల్సి ఉంది.

# 29న దీక్షాదివస్



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :** రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ఈ నెల 29వ తేదీన దీక్ష దివస్‌ను ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర సాధనలో అత్యంత కీలకమైన ఘట్టంగా దీక్ష దివాస్ నిలుస్తుందని వ్యాఖ్యానించారు. 2009,నవంబర్ 29వ తేదీన భారత రాష్ట్ర సమితి (అప్పటి టిఆర్ఎస్) అధ్యక్షులు కెసిఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షతో మలిదశ ఉద్యమం ఉవ్వెత్తిన ఎగిసి స్వరాష్ట్ర సాధనకు బలమైన పునాదులు వేసిందని తెలిపారు. దీక్షకు వెళ్లే ముందు తెలంగాణ వచ్చుడో- కెసిఆర్ సచ్చుడో అనే తెగింపుతో చేపట్టిన ఈ దీక్ష సబ్బండవర్ణాల తెలంగాణ ప్రజలను ఏకం చేసిందని పేర్కొన్నారు. ఈ దీక్ష యావత్ భారతదేశ రాజకీయ వ్యవస్థను కదిలించి, చరిత్రలో తొలిసారి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వం స్వయంగా ప్రకటన చేసేలా చేసి దశాబ్దాల తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చిందని అన్నారు. ఈ నెల 29న కరీంనగర్ లో జరిగే దీక్ష దివాస్ కార్యక్రమంలో కెటిఆర్ పాల్గొననున్నారు.

# చట్టాలను ఉల్లంఘించారు




## తక్షణమే అరెస్టు చేయాలి: ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ: సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు విషయంలో అదానీ గ్రూపు చైర్మెన్ గౌతం అదానీ అధికారులకు ముడుపులు ఇచ్చేందుకు ప్రయత్నించినట్టు నేరాభియోగం నమోదైంది. ఆ కేసులో అమెరికా కోర్టు ఆయనపై అరెస్టు వారెంట్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. గౌతం అదానీ.. భారతీయ, అమెరికా చట్టాలను ఉల్లంఘించినట్టు స్పష్టమవుతున్నదని ఆరోపించారు. మోడీ, అదానీ కలిసి ఉంటే, ఆ ఇద్దరూ ఇండియాలో క్షేమంగా ఉంటారని ఆయన పేర్కొన్నారు. అదానీని తక్షణమే అరెస్టు చేయాలని, ఈ కేసులో మాధబి పురి బుచ్‌నూ విచారించాలని అన్నారు.దేశంలోని సీఎంలను అరెస్టు చేస్తున్నారని, కానీ అదానీ మాత్రం పరారీలో ఉంటున్నారని ఆరోపించారు. ఈ అంశంపై ఎన్నాళ్ల నుంచో ప్రశ్నిస్తున్నామని, కానీ అదానీని మోడీ రక్షిస్తున్నారని రాహుల్ గాంధీ తెలిపారు. ఈ స్కామ్‌లో ప్రధాని పాత్ర కూడా ఉన్నట్టు ఆరోపించారు. ప్రతిపక్ష నేతగా ఈ అంశాన్ని లోక్‌సభలో లేవనెత్తుతానని చెప్పారు. అదానీ నేరాలపై జేపీసీ విచారణ జరిపించాలన్న డిమాండ్ కొనసాగుతుందన్నారు. భారత సర్కారు గౌతం అదానీకి రక్షణగా నిలుస్తోందని, ఆయన్ను అరెస్టు చేయడం కానీ విచారణ చేయడం కానీ జరగదని ఇందుకు తాను గ్యారెం టీ ఇస్తున్నట్టు రాహుల్ గాంధీ తెలిపారు. గౌతం అదానీ ఎందుకు ఈ దేశంలో స్వేచ్ఛగా విహరిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. రెండు వేల కోట్ల స్కామ్‌తో పాటు ఇతర కుంభకోణాల్లో ఆయన పాత్ర ఉన్నట్టు తెలిసినా ప్రభుత్వం ఎందుకు అరెస్టు చేయడం లేదని ఆయన అడిగారు.

# నెతన్యాహుకు ఐసీసీ అరెస్టు వారంట్

అమెస్టర్‌డామ్: గాజాలో యుద్ధ నేరాలకు, మానవాళి వ్యతిరేక చర్యలకు పాల్పడ్డారంటూ ఇజ్రాయిల్ ప్రధాని బెంజామిన్ నెతన్యాహు, మాజీ రక్షణ మంత్రి యోవ్ గాలంట్‌లకు అంతర్జాతీయ న్యాయస్థానం అరెస్టు వారంట్లు జారీ చేసింది. అలాగే హమాస్ నేత ఇబ్రహీమ్ అల్ మాస్రిపై కూడా అరెస్టు వారంటు జారీ అయింది.కాగా ఇజ్రాయిల్ ఈ వారంట్లను తోసిపుచ్చింది. న్యాయస్థానం పరిధిని తిరస్కరించింది. గాజాలో యుద్ధ నేరాలకు పాల్పడలేదని పేర్కొంది. నెతన్యాహు, గాలంట్‌లు గాజాలో అమానుష రీతిలో మారణకాండకు పాల్పడ్డారని, ఆహారం, నీరు వంటి మౌలిక అవసరాలను కూడా అందనివ్వకుండా అమానవీయ చర్యలకు దిగారని న్యాయస్థానం పేర్కొంది. ఫలితంగా వేల సంఖ్యలో అక్కడి ప్రజలు మరణించారని తెలిపింది. ఇందుకు అవసరమైన సాక్ష్యాధారాలను కూడా గుర్తించామని పేర్కొంది. కాగా, ఈ ఆదేశాలు ఐసీసీకి సిగ్గుచేటైనవని ఇజ్రాయిల్ మాజీ ప్రధాని బెనెట్ వ్యాఖ్యానించారు. గతేడాది అక్టోబరు 7న ఇజ్రాయిల్‌పై హమాస్ దాడి, అందుకు ప్రతిగా గాజాలో ఇజ్రాయిల్ మిలటరీ కొనసాగిస్తున్న ఆపరేషన్ నేపథ్యంలో నెతన్యాహు, గాలంట్‌లను అరెస్టు చేయాలని ఐసీసీ ప్రాసిక్యూటర్ కరీమ్ ఖాన్ మే 20న కోరారు.



# సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రితో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

(మొదటి పేజీ తరువాయి)..



జిల్లాలో అదనంగా 29 ఉప కేంద్రాల ఏర్పాటుతో పాటు మంచిర్యాల నియోజకవర్గంలోని వెంకట్రావుపేట, చెన్నూర్ నియోజకవర్గంలోని అంగ్రాజ్ పల్లి లలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉత్తర తెలంగాణలో 4 క్యాన్సర్ కేంద్రాలు, వస్కులర్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వైద్య సిబ్బంది సంఖ్యను పెంచి, ప్రజలకు వైద్య సేవలను సంపూర్ణంగా అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. మహిళలను విద్యావంతులను చేసి, సమాజంలో అభివృద్ధిలోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రజలు రాష్ట్ర అభివృద్ధిలో జవాబుదారీగా ఉండాలని, సిద్ధాంతపరంగా సమాజ అభివృద్ధిలో భవిష్యత్తు నిర్ణయాలను జాగ్రత్తగా తీసుకోవాలన్నారు. రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ సంవత్సరం కాలంలో అనేక రంగాలలో అభివృద్ధి సాధించిందని, ఈ క్రమంలో నవంబర్ 19 నుండి డిసెంబర్ 7 వరకు ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారని తెలిపారు. మంచిర్యాలలో ఏర్పాటు చేస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రితో 7 నియోజకవర్గాలు, మహారాష్ట్ర, చత్తీస్ ఘడ్, ఇతర రాష్ట్రాల నుండి వైద్య సేవల నిమిత్తం వచ్చే ప్రజలకు అందుబాటులో అన్ని సేవలను అందించడం జరుగుతుందని, ప్రజలకు భారం కాకుండా ఉచితంగా సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యతని ఇస్తుందని, ప్రజలకు మరింత వేగవంతమైన సేవలు అందించేందుకు వైద్యులు, సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అకుంఠిత దీక్షతో ఆసుపత్రి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని, మంచిర్యాలలో వరద ప్రభావిత ప్రాంతాలు ముంపుకు గురికాకుండా 262 కోట్ల రూపాయల వ్యయంతో కరకట్ట నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని, 40 కోట్ల రూపాయలతో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు అభివృద్ధి చేసి, నాణ్యతా ప్రమాణాలతో విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ పథకం క్రింద అంతర్గత రహదారులను నిర్మిస్తూ, మండల, జిల్లా కేంద్రాలకు అనుసంధానం చేయడంతో వేగవంతమైన అభివృద్ధికి బాటలు వేస్తున్నామని తెలిపారు. జిల్లాలో పారిశ్రామిక వాడల అభివృద్ధికి ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడంతో పాటు చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధిని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటులో భాగంగా రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో మొదటిసారిగా మంచిర్యాల నియోజకవర్గంలోని దండేపల్లిలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడంతో పాటు జిల్లా ప్రజలకు మందులను అందుబాటులో ఉంచేందుకు డ్రగ్ స్టోర్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 6 గ్యారంటీల అమలుకు ఆర్థిక క్రమశిక్షణతో చర్యలు చేపడుతున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని, వసతి గృహ విద్యార్థులకు కాస్మొటిక్, డైట్ చార్జీలు పెంచడం జరిగిందని వివరించారు. 2 లక్షల రూపాయల రుణమాఫీలో భాగంగా రైతులకు 3 విడతలలో రాష్ట్ర వ్యాప్తంగా 18 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ క్రింద అందించడం జరిగిందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా సన్నరకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని, సింగరేణి సంస్థలో పని చేస్తున్న కార్మికులతో పాటు కాంట్రాక్టు కార్మికులకు బోనస్ అందించామని, 800 మెగావాట్ల సామర్థ్యంతో 3 పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఒకటి తర్వాత ఒకటి అమలు చేస్తున్నామని, ఆర్థిక వ్యవస్థను సరిచేసి, ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలు అందిస్తామని తెలిపారు. మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి దాదాపు 15 లక్షల మందికి ఉపయోగపడుతుందని, ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లలేని వారికి ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రి ఏర్పాటు కొరకు ప్రభుత్వం 300 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని, 225 పడకలతో మాత శిశు, 425 పడకలతో ప్రభుత్వ ఆసుపత్రి కలిపి నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం కొరకు ఈ ప్రాంతం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా స్థానికంగా ఇక్కడే పూర్తి స్థాయిలో అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రితో జిల్లాతో పాటు పక్క రాష్ట్రాల నుండి వచ్చే ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, పోలీసు అధికారులు, ప్రజా ప్రతినిధులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# ఆసీస్‌లో హ్యాట్రిక్ విజయంపై భారత్ గురి

## సొంతగడ్డపై జోరుమీదున్న కమిన్స్‌సేన

## నేటి నుంచి ఆసీస్‌తో భారత్ తొలి టెస్టు

**హైదరాబాద్ :** రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ అందుబాటులో లేడు. యువ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ గాయం బారిన పడ్డాడు. టాప్ ఆర్డర్ బ్యాటింగ్ లైనప్‌పై అనిశ్చితి. పెర్త్ టెస్టు ముంగిట టీమ్ ఇండియా పరిస్థితి ఇది. మరోవైపు కెప్టెన్ పాట్ కమిన్స్ సహచర భీకర పేసర్లతో కలిసి సీమ్‌కు పదును పెడుతున్నాడు. స్మిత్, లబుషేన్, ట్రావిశ్ హెడ్‌లు ప్రతీకార విజయం కోసం ఎదురుచూస్తున్నారు. స్వదేశంలో కివీస్ చేతిలో వైట్‌వాష్ ఓటమితో భారత్ కాస్త తగ్గగా.. ఆసీస్ స్వదేశంలో సూపర్ స్పీడ్‌తో కనిపిస్తోంది. ప్రపంచ టెస్టు క్రికెట్‌లో అతిపెద్ద సమరమైన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ నేటి నుంచి ఆరంభం కానుంది. పెర్త్‌లోని ది ఆప్టస్ స్టేడియం భారత్, ఆస్ట్రేలియా తొలి టెస్టు వేదిక కానుంది. భారత కాలమానం ప్రకారం నేడు ఉదయం 7.50 గంటల నుంచి పెర్త్ పోరు షురూ కానుంది.




### కుర్రాళ్లపైనే భారం!

తొలి టెస్టులో టీమ్ ఇండియా కొత్త ఆటగాళ్లపై ఆధారపడనుంది. తుది జట్టులో ఏకంగా నలుగురు కొత్త ముఖాలు కనిపించే అవకాశం ఉంది. దేవదత్ పడిక్కల్, నితీశ్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, ఆకాశ్ దీప్‌లు ఆడనున్నారు. రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ లేకపోవటం భారత్‌కు ప్రతికూలంగా మారింది. ఫామ్‌లో లేని కెఎల్ రాహుల్, దేవదత్ పడిక్కల్ టాప్ ఆర్డర్‌లో ఆడనున్నారు. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి ఫామ్‌లో లేడు. కానీ బలమైన ప్రత్యర్థిపై మెరుపు ఇన్నింగ్స్‌లో ఆడటంలో కోహ్లి దిట్ట. ఆసీస్‌పై కోహ్లికి తిరుగులేని రికార్డులు ఉన్నాయి. రిషబ్ పంత్, ధ్రువ్ జురెల్, యశస్వి జైస్వాల్ మంచి ఫామ్‌లో ఉన్నారు. ఈ ముగ్గురు బ్యాటర్లకు విరాట్ కోహ్లి జతకలిస్తే భారత్‌కు తిరుగుండదు. కానీ పెర్త్‌లో పచ్చిక పిచ్‌పై పదునైన ఆసీస్ పేస్ దాడిని ఏ మేరకు ఎదుర్కొంటారనే ప్రశ్న ఎక్కువగా ఉంది. పేస్ దళపతి జశ్‌ప్రీత్ బుమ్రా జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు. ఆకాశ్ దీప్, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ కృష్ణ, హర్షిత్ రాణాలలో ఇద్దరు బుమ్రాకు జత కలువనున్నారు. తెలుగు తేజం నితీశ్ కుమార్ రెడ్డి పేస్ ఆల్‌రౌండర్‌గా ఆడనుండగా.. స్పిన్ ఆల్‌రౌండర్‌గా రవిచంద్రన్ అశ్విన్ తుది జట్టులో నిలువనున్నాడు.

### ఆత్మవిశ్వాసంతో ఆసీస్

సొంతగడ్డపై చివరి రెండు బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలను ఆస్ట్రేలియా కోల్పోయింది. గత పర్యటనలో టీమ్ ఇండియా ప్రథమ ప్రాధాన్య ఆటగాళ్ల సేవలు కోల్పోయినా.. చిరస్మరణీయ సిరీస్ విజయం అందుకుంది. ఈ పర్యటనలోనూ భారత్ ప్రథమ ప్రాధాన్య ఆటగాళ్ల సేవలను తొలి టెస్టుకు కోల్పోయింది. మరి కొత్త ఆటగాళ్లు పెర్త్ నుంచి అద్భుతం మొదలెడతారా? అనేది చూడాలి. ఆస్ట్రేలియా మాత్రం ఈసారి కచ్చితంగా సిరీస్ కొట్టాలనే పట్టుదలతో కనిపిస్తోంది. యువ ఓపెనర్ మెక్‌స్వీనీపై కంగారూ కెప్టెన్ నమ్మకంగా ఉన్నాడు. ట్రావిశ్ హెడ్ టీ20 తరహాలో సన్నద్ధం అయ్యాడు. మార్నస్ లబుషేన్, స్టీవ్ స్మిత్ ఐదు రోజుల ఆటలో ఎప్పుడూ ప్రమాదకర బ్యాటర్లే. బౌలింగ్ విభాగంలో పాట్ కమిన్స్, మిచెల్ స్టార్క్, జోశ్ హేజిల్‌వుడ్‌లు భారత బ్యాటర్లకు సవాల్ విసరనున్నారు. స్పిన్నర్ నాథన్ లయాన్‌ను మనోళ్లు ఎలా ఎదుర్కొంటారో చూడాలి. మిచెల్ మార్ష్, అలెక్స్ కేరీలు ఈసారి ఆసీస్‌కు ఎక్స్ ఫ్యాక్టర్‌గా నిలువనున్నారు.

### పిచ్, వాతావరణం

ది ఆప్టస్ స్టేడియం సంప్రదాయ పేస్ పిచ్. బుధ, గురు వారాల్లో ఇక్కడ వర్షం కురిసింది. పిచ్ తయారీ ప్రక్రియకు వర్షం అంతరాయం కలిగించింది. వర్షం రాకతో ఆఖరు రెండు రోజుల్లో పిచ్‌పై పగుళ్లు తేలే అవకాశం లేకుండా పోయింది. పిచ్‌పై 8మిమీ మందంలో పచ్చిక ఉంచారు. పేసర్లకు మంచి బౌన్స్, పేస్ లభించనుంది. బ్యాట్‌కు, బంతికి సరసమైన పోటీ ఉండేలా పిచ్ తయారు చేసేందుకు క్యూరేటర్ ఐజాక్ మెక్‌డొనాల్డ్ ప్రయత్నం చేశారు. టాస్ నెగ్గిన జట్టు తొలుత బౌలింగ్ ఎంచుకునే అవకాశం ఎక్కువగా ఉంది. టెస్టు మ్యాచ్ సమయంలో ఎటువంటి వర్షం సూచనలు లేవు.

### తుది జట్లు (అంచనా) :

భారత్: యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్, దేవదత్ పడిక్కల్, విరాట్ కోహ్లి, రిషబ్ పంత్, ధ్రువ్ జురెల్, రవిచంద్రన్ అశ్విన్, నితీశ్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, ఆకాశ్ దీప్, జశ్‌ప్రీత్ బుమ్రా (కెప్టెన్).

ఆస్ట్రేలియా: ఉస్మాన్ ఖవాజ, నాథన్ మెక్‌స్వీనీ, మార్నస్ లబుషేన్, స్టీవ్ స్మిత్, ట్రావిశ్ హెడ్, మిచెల్ మార్ష్, అలెక్స్ కేరీ, మిచెల్ స్టార్క్, పాట్ కమిన్స్ (కెప్టెన్), నాథన్ లయాన్, జోశ్ హేజిల్‌వుడ్.

# అఖండ భారతంలో అదానీకో న్యాయం.. ఆడబిడ్డకో న్యాయమా?

## ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్: గౌతమ్ అదానీపై అమెరికాలో కేసు నమోదైన విషయం తెలిసిందే. సోలార్ ప్రాజెక్ట్ కాంట్రాక్ట్ కోసం నిధుల సేకరణకు 265 మిలియన్ డాలర్లు లంచం ఇచ్చారని ఆరోపణలు తెర పైకి వచ్చాయి. అదానీ మేనల్లుడు సాగర్ అదానీతో పాటు 8 మందిపై కేసు నమోదు చేసి వారెంట్ జారీ చేసింది న్యూయార్క్ కోర్టు. గౌతమ్ అదానీకి ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. ఈ నేపథ్యంలో అదానీ గ్రూపు స్పందించింది. యూఎస్ డిపార్టుమెంట్ ఆఫ్ జస్టిస్ తమ సంస్థపైన చేసిన ఆరోపణలు పూర్తిగా



నిరాధారమైనవని స్పష్టం చేసింది. మరోవైపు అదానీ వ్యవహారంపై బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కవిత సంచలన ట్వీట్ చేశారు. “ఎన్ని సార్లు ఎన్ని ఆరోపణలు వచ్చినా ప్రధాని, అదానీ వైపేనా? అఖండ భారతంలో అదానీకో న్యాయం.. ఆడబిడ్డకో న్యాయమా? అని ప్రశ్నించారు. అసలు ఆధారాలు లేకున్నా ఆడబిడ్డను కాబట్టి అరెస్ట్ చేయడం ఈజీ.. ఆధారాలు ఉన్నా అదానీని అరెస్ట్ చేయడం మాత్రం కష్టమా” అని ప్రధాని ని ప్రశ్నించింది